
News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in


# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :360 | ఖమ్మం | గురువారం ఫిబ్రవరి 13, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad





## ఏ క్షణమైనా..
## పంచాయతీ ఎన్నికల
# షెడ్యూల్ !

- నోటిఫికేషన్ విడుదల కోసం మీటింగ్స్
- ముందు పంచాయతీ, తర్వాత ఎంపీటీసీ
- పక్కా వ్యూహంతో కాంగ్రెస్ అడుగులు
- రాజకీయ పార్టీలతో ఈసీ సమావేశం
- సీసీసీలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- బీసీ రిజర్వేషన్లపై క్లారిటీయే తరువాయి
- 23% స్థానాలకు కేటాయించే చాన్స్
- సుప్రీం విధించిన 50% నిబంధనే కారణం

హైదరాబాద్: పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను వెంట వెంటనే నిర్వహించనుందని సమాచారం. ఎన్నికలకు సన్నద్ధతపై ఇటు ప్రభుత్వం, అటు ఎన్నికల కమిషన్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. ఓటర్ల జాబితాను సైతం ఈసీ ఇటీవలే ప్రకటించింది. ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్స్ పెట్టే అవకాశం ఉంది.



## NOTA
### నోటాపై తలోమాట

- వద్దన్న కాంగ్రెస్
- కావాలన్న బీఆర్ఎస్, జనసేన
- ఇప్పుడే చెప్పలేమన్న బీజేపీ
- నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే రీ ఎలక్షన్ కరెక్ట్ కాదు: సీపీఎం
- 3 రోజుల్లో చెప్తామన్న టీడీపీ

వివరాలు 2లో..

## తెలంగాణ సచివాలయంలో ఆరో అంతస్తు నుండి ఊడిపడిన పెచ్చులు



- రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుపై పడిన పెచ్చులు
- పెచ్చులు ఊడిపడిన సమయంలో ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రమాదం
- ఆరో అంతస్తులోనే సీఎంవో, సీఎస్ కార్యాలయాలు

వివరాలు 2లో..

# కోళ్ల దిగుమతులపై నిఘా!

- అప్రమత్తమైన తెలంగాణ ప్రభుత్వం
- బర్డ్ ఫ్లూ వచ్చిన కోళ్లను తాకవద్దని నిర్వాహకులకు సూచన
- సరిహద్దుల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి కోళ్ల దిగుమతులపై నిఘా
- ఏపీ నుంచి కోళ్లతో వస్తున్న వాహనాలను వెనక్కి తిప్పి పంపుస్తున్న అధికారులు
- రాష్ట్ర సరిహద్దుల్లో పశుసంవర్ధకశాఖ చెక్ పోస్టులు ఏర్పాటు



హైదరాబాద్:
తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కలకలం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. బర్డ్ ఫ్లూ వచ్చిన కోళ్లను తాకవద్దని నిర్వాహకులకు సూచిస్తూనే.. సరిహద్దుల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి కోళ్ల దిగుమతులపై నిఘా పెట్టింది. తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ వణికిస్తోంది. బర్డ్ ఫ్లూ భయంతో ఇప్పటికే చికెన్ అమ్మకాలు భారీ పడిపోయాయి. ఇదే సమయంలో చికెన్ రేట్లు కూడా తగ్గిపోయాయి. మరోవైపు.. ఏపీ నుంచి కోళ్లతో వస్తున్న వాహనాలను అధికారులు వెనక్కి తిప్పి పంపుతున్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో పశు సంవర్ధకశాఖ చెక్ పోస్టులు ఏర్పాటు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 24 చెక్ పోస్టులను ప్రారంభించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు చెక్ పోస్టులను ఏర్పాటు చేయగా.. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా సరిహద్దుల్లో ఎనిమిది, ఖమ్మం, ములుగు, సంగారెడ్డి జిల్లాల్లో మరో 21 చెక్

వివరాలు 2లో..



# మరోసారి కుల గణన సర్వే

- ఫిబ్రవరి 16 నుంచి 28వ తేదీ వరకు ఈ సర్వే నిర్వహిస్తాం
- తెలంగాణలో 3.1 శాతం మంది సర్వేలో పాల్గొన లేదు
- గతంలో నిర్వహించిన సర్వేలో పాల్గొనని వారి కోసమే ఈ సారి నిర్వహిస్తున్నాం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- సర్వేలో పాల్గొనే వాళ్ళు టోల్ ఫ్రీ, మండల కేంద్రాలు, ఆన్లైన్ ద్వారా సర్వేలో పాల్గొనవచ్చు..
- రాబోయే అసెంబ్లీలో బిల్లు పెట్టి.. చట్టం చేస్తాం.
- అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలిపి..కేంద్రానికి పంపుతాం.

హైదరాబాద్
తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కుల గణన సర్వే నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఫిబ్రవరి 16 నుంచి 28వ తేదీ వరకు ఈ సర్వే నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణలో 3.1 శాతం

వివరాలు 2లో..

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



- కేంద్రమంత్రి షెకావత్‌కు తెలంగాణ బీజేపీ ఎంపీల విజ్ఞప్తి
- కేంద్రమంత్రి షెకావత్‌ను కలిసిన ఎంపీలు డి.కె. అరుణ, రఘునందన్ రావు, విశ్వేశ్వర్ రెడ్డి
- దేశంలో 12 కోట్ల బంజారాలు ఉన్నారన్న బీజేపీ ఎంపీలు
- కేంద్రం అధికారికంగా జయంతిని నిర్వహించాలని విజ్ఞప్తి

వివరాలు 2లో..

## రాజ్యసభకు కమల్ హాసన్?

- సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్ధతు ప్రకటించిన ఆయన..
- జూన్‌లో రాజ్యసభ నుంచి ఆరు సీట్లు ఖాళీ కానున్నాయి
- ఎన్నికల్లో మద్దతు ప్రకటించిన కమల్‌ను రాజ్యసభకు పంపే యోచనలో డీఎంకే అధినేత,



వివరాలు 2లో..

# అవినీతిమయ దేశాల జాబితా విడుదల!

- అవినీతిలో 96వ స్థానంలో భారత్
- అవినీతి అత్యల్పంగా ఉన్న దేశంగా తొలి స్థానంలో డెన్మార్క్
- వివిధ దేశాల్లోని నిపుణులు, వ్యాపారుల అభిప్రాయాల ఆధారంగా ప్రభుత్వంలో అవినీతి ఏ స్థాయిలో ఉందో టీఐ సంస్థ కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్‌ను విడుదల
- గతశతాబ్దంలో ఎన్నడూ లేని విధంగా అనేక దేశాల్లో అవినీతి
- ఇక ఈ జాబితాలో సౌత్ సుడాన్ కేవలం 8 పాయింట్ల స్కోరుతో అత్యంత అవినీతిమయ దేశంగా సోమాలియా




వివరాలు 2లో..

# ఏ క్షణమైనా.. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ !

- మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో పంచాయతీ ఎన్నికలపై సీఎస్ శాంతి కుమారి, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చిన వెంటనే షెడ్యూల్ రిలీజయ్యే అవకాశం ఉంది. 42% సీట్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో పాత పద్ధతినే అమలు చేస్తారని తెలుస్తోంది.

ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు యాభైశాతం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అంతకన్నా ఎక్కువ సీట్లు కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉభయ సభలను సమావేశపర్చి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఈ తరుణంలో అది సాధ్యం కాదని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఒక అడుగు ముందుకు వేసింది. తమ పార్టీ 42% సీట్లను బీసీలకు కేటాయిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు.




### పక్కా వ్యూహంతో కాంగ్రెస్

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ ఇటీవలే రైతు భరోసా మొత్తాన్ని కర్షకుల ఖాతాల్లో జమ చేసింది. బీసీ కులగణన చేపట్టి 56 శాతం వెనుకబడిన వర్గాల వారున్నారని తేల్చింది. వారికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులున్న దృష్ట్యా పార్టీగా ప్రకటిస్తామని వివరించింది. ముందుగా పార్టీ గుర్తుతో సంబంధం లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఏక గ్రీవాలు అధికంగా చేయడం ద్వారా మెజార్టీ పంచాయతీలను హస్తగతం చేసుకోవాలని భావించింది.

ఈసీ నోటా అంశాన్ని తెరమీదకు తేవడంతో కొంత ఇబ్బంది పడ్డ కాంగ్రెస్.. ఇవాళ నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ లో ఒకే అభ్యర్థి బరిలో ఉంటే నోటాతో పోటీ పెట్టే అంశాన్ని వ్యతిరేకించింది. గెలిచిన సర్పంచులు.. అభివృద్ధి కోసం తమ పార్టీలో చేరుతారని భావిస్తోంది. వారిని చేర్చుకొని వాళ్ల అండతో ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమయ్యే అవకాశ ఉంది. ఇలా చేయడం ద్వారా మెజార్టీ మండలాల్లో పాగా వేయొచ్చన్నది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది.

### బీసీలకు దాదాపు 23%

సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం బీసీలకు కొంచం తక్కువ 23% సీట్లను కేటాయించనుంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు 28% స్థానాలను కేటాయించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై న్యాయ సమీక్ష జరిగిన తర్వాత ఎలాంటి ఆటంకాలు రావని నిర్ధారించుకున్న మీదటే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.

# కోళ్ల దిగుమతులపై నిఘా!

-మొదటిపేజీ తరువాయి

పోస్టులను ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో ఇతర రాష్ట్రాల కోళ్లు, గుడ్ల వాహనాలను అడ్డుకుంటున్నారు.

ఇదిలా ఉండగా.. బర్డ్ ఫ్లూ వ్యాప్తిపై హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేశారు అధికారులు. హైదరాబాద్‌లోని పశు సంవర్ధకశాఖ డైరెక్టరేట్లో 040-23314876 నంబర్ కాల్ చేయాలని సూచించారు. కోళ్లలో అసాధారణ మరణాలు, ఏమైనా వ్యాధి లక్షణాలుంటే ఈ హెల్ప్ లైన్‌లకు సమాచారం ఇవ్వాలని జిల్లాల పశువైద్యాధికారులకు తెలిపారు. ఇక, బర్డ్ ఫ్లూ కారణంగా తెలుగు రాష్ట్రా?ల్లో పౌల్ట్రీ వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాతపడుతున్న నేపథ్యంలో భారీ నష్టాలు వచ్చాయని ఆవేదన చెందుతున్నారు.

### చెక్‌పోస్టులు ఇలా..

ఏపీ నుంచి తెలంగాణలోకి కోళ్లు రాకుండా అడ్డుకునేందుకు రాష్ట్ర సరిహద్దు అయిన కోదాడ మండలం రామాపురం క్రాస్‌రోడ్ వద్ద విజయవాడ %-% హైదరాబాద్ జాతీయ రహదారిపై చెక్ పోస్టు ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి ఏపీ వైపు నుంచి కోళ్లతో వస్తున్న డీసీఎంను వెనక్కి పంపినట్టు కోదాడ మండల పశువైద్యాధికారి మధు తెలిపారు. ఖమ్మం జిల్లా సరిహద్దుగా ఉండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఏపీ%-%ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు చేస్తూ కోళ్లు దిగుమతి కాకుండా అడ్డుకుంటున్నారు. ఏపీ సరిహద్దుల్లో ఉన్న కోళ్ల పరిశ్రమల నిర్వాహకులు, పోలీసు, రెవెన్యూ, ఫారెస్ట్ తదితర శాఖల అధికారులతో బుధవారం సమావేశం నిర్వహిస్తున్నామని ఖమ్మం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి.వెంకటనారాయణ, వెల్లడించారు. నిజామాబాద్ జిల్లాకు మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న సాలూర, కందకుర్తిచెక్ పోస్టుల వద్ద పశుసంవర్థక, పోలీసు శాఖలు కలిసి వాహనాలను తనిఖీ చేస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి నిజామాబాద్‌లోకి కోళ్లతో పాటు ఏ జీవాలను కూడా రవాణా చేయకుండా నిరోధిస్తున్నారు.

### తెలంగాణలో బర్డ్ ఫ్లూ లేదు.. చికెన్ తినొచ్చు

తెలంగాణ పశు సంవర్ధకశాఖ డైరెక్టర్ గోపి తాజాగా మాట్లాడుతూ..'తెలంగాణలో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదు. వరంగల్, ఖమ్మం జిల్లాలో కోళ్ల మృతిపై రక్త నమూనాలను ల్యాబ్స్‌కు పంపించాం. ఇతర కారణాలతో కోళు ్లు మృతి చెందినట్లు తేలింది. బర్డ్ ఫ్లూపై పౌల్ట్రీ రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నాం. కోళ్ల ఫారాల చుట్టూ బయో సెక్యూరిటీ జాగ్రత్తలు తీసుకోవాలి. కోళ్ల నుంచి మనుషులకు ఈ వైరస్ సోకే అవకాశం చాలా తక్కువ. ఈ నేపథ్యంలో చికెన్ తినడం వలన ఎలాంటి ఇబ్బంది లేదు. చికెన్, కోళ్లను ఉడికించి తినటం వలన వైరస్ బతికే ఛాన్స్ లేదు. కోళ్ల ఫారాలలో వైరస్ సోకిన కోళ్లకు దగ్గరగా పనిచేసే వారికి స్వల్పంగా దగ్గు, జలుబు వచ్చే అవకాశం ఉంది. వైరస్ వ్యాప్తి చెందకుండా తెలంగాణ సరిహద్దులో చెక్ పోస్టులు ఏర్పాటు చేశాం' అని చెప్పుకొచ్చారు.

# అవినీతిమయ దేశాల జాబితా విడుదల!

ప్రపంచ దేశాల్లో అవినీతి ఏ స్థాయిలో ఉందో చెబుతూ ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ (టీఐ) సంస్థ కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్‌ను విడుదల చేసింది. అవినీతి అత్యల్పంగా ఉన్న డెన్మార్క్ ఈ జాబితాలో తొలి స్థానం సొంతం చేసుకోగా భారత్ 96వ స్థానంలో నిలిచింది. వివిధ దేశాల్లోని నిపుణులు, వ్యాపారుల అభిప్రాయాల ఆధారంగా ప్రభుత్వంలో అవినీతి ఏ స్థాయిలో ఉన్నదో ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ ముదింపు వేసింది. మొత్తం 180 దేశాలతో ఈ లిస్టు సిద్ధం చేసింది. అత్యంత అవినీతిమయ దేశాలకు సున్నా స్కోరు, అవినీతి ఇసుమంతైనా లేని దేశాలకు 100 స్కోరు కేటాయించింది ఈ లిస్టు ప్రకారం, గత నివేదికలతో పోలిస్తే భారత్ స్కోరు స్వల్పంగా తగ్గింది. 2023 నివేదికలో భారత్ 38 పాయింట్లు, 2022 నాటి రిపోర్టులో 40 పాయింట్స్ సాధించింది. తాజాగా 2024 రిపోర్టులో భారత్ స్కోరు 38గా నిర్ధారించారు. ఇక భారత్ పొరుగు దేశాలై పాకిస్థాన్ 135వ స్థానం, శ్రీలంక 121 స్థానంలో ఉన్నాయి. బంగ్లాదేశ్ 149 స్థానంలో ఉండగా చైనా 76వ ర్యాంకు సొంతం చేసుకుంది. గతశతాబ్దంలో ఎన్నడూ లేని విధంగా అనేక దేశాల్లో అవినీతి పెరిగిందని ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ పేర్కొంది. అగ్రరాజ్యాలైన అమెరికా, ఫ్రాన్స్‌తో పాటు నిరంకుశత్వ పాలన సాగుతున్న రష్యా, వెనిజువెలాలో కూడా ప్రభుత్వాల అవినీతి పెరిగిందని టీఐ పేర్కొంది. అమెరికా స్కోరు 69 నుంచి 65 పాయింట్లకు తగ్గి 24 స్థానం నుంచి 28 స్థానానికి పడిపోయింది. ఫ్రాన్స్ కూడా నాలుగు పాయింట్లు కోల్పోయి



25 స్థానానికి పరిమితమైంది. ఇక జర్మనీ మూడు పాయింట్ల కోల్పోయి 75 స్కోరుతో 15వ ర్యాంకుతో సరిపెట్టుకుంది.

ఇక ఈ జాబితాలో సౌత్ సుడాన్ కేవలం 8 పాయింట్ల స్కోరుతో అత్యంత అవినీతిమయ దేశంగా సోమాలియాను వెనక్కు నెట్టి తొలిస్థానంలోకి వచ్చింది. ఇక సోమాలియా 9 పాయింట్లు, వెనెజువెలా 10 పాయింట్లు, సిరియా 12 పాయింట్లతో ఆ తరువాత స్థానాల్లో నిలిచాయి. ప్రపంచంలో అవినీతి ఆందోళనకర స్థాయిలోనే ఉందని టీఐ అభిప్రాయపడింది. ఈ జాబితాలోని 32 దేశాలే అవినీతిని కొంతమేర అరికట్టగలిగాయని, మిగతా 148 దేశాల్లోని పరిస్థితి యథాతథంగా ఉండటం లేదా మరింత దిగజారడం చూశామని టీఐ పేర్కొంది.

# రాజ్యసభకు కమల్ హాసన్?

చెన్నై : సీనియర్ నటుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారనే చర్చ తమిళనాట జోరుగా నడుస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ప్రకటించిన ఆయన.. డీఎంకే అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు. ఆ ఎన్నికల్లో మొత్తం 39 సీట్లను కూటమి కైవసరం చేసుకుంది. దీంతో ఆయన్ను పెద్దల సభకు నామినేట్ చేయాలని డీఎంకే భావిస్తోందన్నది ఆ ప్రచార సారాంశం. ఈ ఏడాది జూన్‌లో రాజ్యసభ నుంచి ఆరు సీట్లు ఖాళీ కానున్నాయి. అయితే ఎన్నికల్లో మద్దతు ప్రకటించిన కమల్‌ను రాజ్యసభకు పంపే యోచనలో డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ ఉన్నారట. తాజాగా.. బుధవారం తమిళనాడు మంత్రి పీకే శేఖర్‌బాబు కమల్ హాసన్ నివాసానికి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. మరోవైపు కమల్ పార్టీ మక్కల్ నీది మయ్యమ్ ప్రతినిధి మురళి అప్పాస్.. తమ పార్టీకి ఓ రాజ్యసభ సీటు దక్కబోతుందనే విషయాన్ని ధృవీకరించారు. అయితే అది ఎవరనేది పార్టీ అధ్యక్షుడు కమల్ హాసనే నిర్ణయిస్తారని తెలిపారాయన. శేఖర్‌బాబుతో కమల్ జరిపిన చర్చల సారాంశాన్ని ఆయన మీడియాకు వివరించేందుకు నిరాకరించారు. 2018, ఫిబ్రవరి 21వ తేదీన కమల్ హాసన్ ఎన్ఎంఎం పార్టీని మధురైలో స్థాపించారు. అప్పటి నుంచి ఏ ఎన్నికల్లోనూ ఆ పార్టీ ప్రభావం చూపెట్టలేకపోయింది. 2019 సార్వత్రిక ఆయన పార్టీ పోటీ చేసినప్పటికీ. ఆశించిన ఫలితం సాధించలేకపోయింది. అయితే.. ఓటు షేర్ మాత్రం 3.72 శాతం దక్కించుకుంది. మరీ ముఖ్యంగా చెన్నై, కోయంబత్తూరు, మధురైలో భారీగా ఓట్లు పడ్డాయి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఆ పార్టీ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేసినా.. ఒక్క సీటు గెలవలేకపోయింది. కోయంబత్తూరులో పోటీ చేసిన కమల్.. బీజేపీ అభ్యర్థి వనతిశ్రీనివాసన్ చేతిలో 1,728 ఓట్ల మెజారిటీలోఓటమి పాలయ్యారు. 2022 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసినా.. 140 స్థానాలకు ఒక్కటి కూడా గెలవలేకపోయింది.

# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి




దేశవ్యాప్తంగా 12 కోట్ల బంజారాలు ఉన్నారని, బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ భారతీయ జనతా పార్టీ ఎంపీలు డి.కె. అరుణ, రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ జయంతిని దేశవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించాలన్నారు.

అవసరమైతే ఈ అంశాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకువెళతామన్నారు. కొన్ని రాష్ట్రాల్లో సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అధికారికంగా జయంతిని నిర్వహించాలని కోరారు. ఈ నెల 15న సంత్ సేవాలాల్ జయంతి ఉందని, ఈ లోపు వీలుకాకపోతే వచ్చే ఏడాదికైనా అధికారికంగా నిర్వహించేలా చూడాలని కోరారు.

# మరోసారి కుల గణన సర్వే

-మొదటిపేజీ తరువాయి

మంది సర్వేలో పాల్గొన లేదని చెప్పారు.

గతంలో నిర్వహించిన సర్వేలో పాల్గొనని వారి కోసమే ఈ సారి నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే కుల గణన సర్వే కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇక కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ సర్వేలో వివరాలు వెల్లడించ లేదని మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో రాష్ట్రంలో బీసీల శాతం స్వల్పంగా తగ్గినట్లు నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో 2014లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వేలో 51 శాతానికి పైగా బీసీలు ఉన్నారని ఆ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం జరిపిన సర్వేలో బీసీల శాతం దాదాపు 5 శాతానికిపైగా తగ్గడంపై ఆయన సందేహం వ్యక్తం చేశారు.

సర్వేలో పాల్గొనే వాళ్ళు టోల్ ఫ్రీ, మండల కేంద్రాలు, ఆన్లైన్ ద్వారా సర్వేలో పాల్గొనవచ్చు..కేసీఆర్ కేటీఆర్ లాంటి వాళ్లకు మరో అవకాశం ఇస్తున్నాం. రాష్ట్ర జనాభాలో వీళు ్ళ చేరాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మార్చి మొదటి వారంలో కేబినెట్ ఆమోదం తెలుపుతాం. ఎన్నికల వాగ్దానం మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం. రాబోయే అసెంబ్లీలో బిల్లు పెట్టి.. చట్టం చేస్తాం.

అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలిపి..కేంద్రానికి పంపుతాం. త్వరలోనే తెలంగాణ నుంచి బృందంగా వెళ్లి ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులు, పార్లమెంట్ పెద్దలను కలుస్తాం. కేంద్రం వద్దకు వెళ్లినప్పుడు కలిసివచ్చే రాజకీయ పార్టీలను తీసుకెళ్తాం. దశాబ్దాల బీసీ కల త్వరలోనే నెరవేర్చబోతున్నాం. ఓబీసీల లక్ష్యాలను సాధించడానికి సహకరించిన వారికి ధన్యవాదాలు. బీసీ రిజర్వేషన్లు ప్రకటన తర్వాతే పంచాయతీ ఎన్నికలు ఉంటాయి. బీసీ రిజర్వేషన్లు కల్పించడానికి కేంద్రం చట్టబద్ధత కల్పిస్తుందని ఆశిస్తున్నాం. మా పార్టీ ఎంపీలే కాదు...అన్ని పార్టీల ఎంపీలను కలుపుకోని వెళ్తాం.' అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

ఈ నేపథ్యంలో కులగణన సర్వే మళ్లీ నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు కుల గణన సర్వే మళ్లీ నిర్వహించాలంటూ కేటీఆర్ డిమాండ్‌పై రేవంత్ కేబినెట్‌లోని పలువురు మంత్రులు మండిపడ్డారు. ఆ క్రమంలో కొండ సురేఖ సైతం కేటీఆర్‌కు కాస్తా ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. కుల గణన సర్వే మళ్లీ నిర్వహించాలంటే.. మీతోపాటు మీ ఫ్యామిలీ దరఖాస్తు చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొండా సురేఖ కౌంటర్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

దేశంలో కుల గణన జరగాలని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో తాము అధికారంలోకి వస్తే.. తెలంగాణలో కుల గణన సర్వే నిర్వహిస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చింది. దీంతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు ఆ పార్టీకి పట్టం కట్టాడు. దాంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ కుల గణన సర్వే నిర్వహించింది. ఈ సర్వేపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఈ నేపథ్యంలో మరోసారి కుల గణన సర్వే నిర్వహించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది.

## హోంగార్డులకు జీతాలేవి..
## రేవంత్ ప్రభుత్వంపై హరీష్‌రావు ఫైర్




హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో హరీష్‌రావు షాకింగ్ కామెంట్స్ చేశారు. హోం గార్డులకు జీతాలు చెల్లించక పోవడం పట్ల రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 16వేలకు పైగా ఉన్న హోంగార్డులకు 12 రోజులు గడస్తున్నా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని అన్నారు. చిన్న జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్న హోంగార్డులు చేతిలో చిల్లిగవ్వలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. ఈఎంఐలు చెల్లించకపోవడం వల్ల బ్యాంకు అధికారులు ఫోన్లు చేసి నిలదీస్తున్న పరిస్థితి ఉందని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి నెలా ఇదే తీరు కొనసాగుతున్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని ధ్వజమెత్తారు. మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీరికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులకు వాతలు పెడుతున్నారని విమర్శించారు. ఇది ప్రజా పాలన కాదు, ప్రజా వ్యతిరేక పాలన అని ఆక్షేపించారు. హోంగార్డులకు వేతనాలు తక్షణం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## తెలంగాణ సచివాలయంలో ఆరో అంతస్తు నుండి ఊడిపడిన పెచ్చులు

తెలంగాణ రాష్ట్ర సచివాలయ భవనంలో పెచ్చులు ఊడిపడి ఒక కారు ధ్వంసమైంది. కాసేపటి క్రితం సచివాలయ భవనంలోని ఆరో అంతస్తు నుండి పెచ్చులు ఊడిపడి పార్కింగ్‌లో ఉన్న రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుపై పడ్డాయి. ఈ ఘటనలో కారు స్వల్పంగా ధ్వంసమైంది. పెచ్చులు ఊడిపడిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సచివాలయంలోని ఆరో అంతస్తులోనే ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయాలు ఉన్నాయి. కొత్తగా నిర్మించిన సచివాలయ భవనం నుండి పెచ్చులు ఊడిపడటం చర్చనీయాంశంగా మారింది.

## దళితుల మామిడి తోటను మేస్తున్న పశువులు .

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు .



సి కె న్యూస్ దమ్మపేట ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

దమ్మపేట మండలం వడ్లగూడెం రెవెన్యూ మౌసాలోని 90/1 సర్వే నెంబర్లు దళితులకు 8 ఎకరాల లేత మామిడి తోటను పశువులు తిని పాడు చేస్తున్నాయి. డోలాలోకేష్ ,తడికమళ్ళ భాస్కరరావు అనే దళిత రైతులు 8 నెలల క్రితం ఈ మామిడి తోటను నాటుకున్నారు. సరిహద్దునున్న ఇద్దరు గిరిజనేతర రైతులు సరిహద్దుగా ఉన్న కంచెను ఉద్దేశపూర్వకంగా తొలగించి పశువులు ,మేకలు ,గొర్రెలు దళిత రైతుల తోటలోకి పోయి తోటను పాడు చేయడానికి సహకరిస్తున్నారు .హద్దుగా ఉన్న కంచెను తరచూ తొలగిస్తుండడంతో గత నెల 25న దళిత రైతులు దమ్మపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్టు సి కె న్యూస్ ప్రతినిధికి తెలిపారు. తాము ఫిర్యాదు చేశాక ఎస్సై ఇరువర్గాలను పిలిచి మాట్లాడారని అయినా ఆ గిరిజనేతర రైతులు తమను మీరు మామిడి తోట ఎలా పెంచుతారు చూస్తామని బెదిరిస్తున్నారని దళిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .

90/1 సర్వే నెంబర్ స్టోరీ .

గిరిజనేతర దళిత రైతుల మధ్య లేత మామిడి తోట వివాదం నడుస్తున్న 90/1 సర్వే నెంబరు గిరిజన ప్రాంతం ఇక్కడ గిరిజనేతరులకు సరైన పట్టాలు లేకపోతే భూమి మీద హక్కు ఉండదు. ఈ ప్రాంతంలో గిరిజనులు లేకపోవడం వల్ల గిరిజనేతరుల స్వాధీనంలోనే భూములు ఉన్నాయి .ఈ సర్వే నంబర్లో 450 ఎకరాల భూమి ఉంటే 450 ఎకరాల్లో గిరిజనేతరులే అనధికారంగా సాగు చేస్తున్నారు. రాజకీయ నాయకుల వల్ల ఈ వివాదాలు నడుస్తున్నాయని వాపోతున్నారు.

# రేవంత్ రెడ్డి సర్కార్ విద్యాశాఖ మంత్రి నీ నియమించాలి.

- రాబోయే బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి.
- పెండింగ్ రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లు విడుదల చేయాలి.
- పాఠశాల విద్యలో ఐదు ఎనిమిది తరగతులకు డిటెన్షన్ విధానం రద్దు చేయాలి.
- విశ్వవిద్యాలయ ల స్వయం ప్రతిపత్తిని కాపాడాలి.
- అమెరికాలో భారత్ పౌరులపై ట్రంప్ దుశ్చర్యలను ఖండించండి.
- విద్యారంగం పై సోయిలేని రేవంత్ రెడ్డి సర్కార్....
- మునిగేలా శివ ప్రశాంత్ భద్రాచలం డివిజన్ కార్యదర్శి.....




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 12,పి డి ఎస్ యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణంలో మదర్ తెరిసా డిగ్రీ కళాశాలలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో విద్య హక్కు చట్టం నిర్దేశించిన ప్రమాణాలను 40597 ప్రభుత్వ పాఠశాలలో కేవలం ఆరు శాతం మాత్రమే కలిగి ఉన్నాయని నేషనల్ ఛాంపియన్ సర్వే తెలిపింది ప్రభుత్వ పాఠశాలలో సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలలపై తల్లి దండ్రులకు నమ్మకం లేకుండా పోతుందని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ విద్య సంస్థలలో వరుస ఘటన జరిగిన పాలకులు మొద్దు నిద్ర వీడడం లేదు. రాష్ట్రంలో అత్యున్నత న్యాయస్థానం ప్రభుత్వాన్ని మందలించే స్థితికి విద్యా వ్యవస్థ చేరింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి విద్యార్థులకు పోష్టికాహారం అందించడంలో రాజీ పడిన ప్రసక్తి లేదని, బాధితుల పై చర్యలు తీసుకుంటానని ప్రకటించారని ఆయన అన్నారు. ప్రభుత్వ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ లో ఈ ఏడాది 40 సార్లు ఫుడ్ పాయిజన్ జరిగి 1040 మంది విద్యార్థుల ఆసుపత్రిలో చేరారు అని ఆయన అన్నారు. ఇప్పటివరకు మిస్ చార్జీలు కాస్మో చార్జెస్ విడుదల చేయక అనేక ఇబ్బందులు పడుతున్న పట్టించు కోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించు కోకపోవడం చాలా దారుణమని ఆయన అన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ల విడుదల చేయక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రవేటు విద్యాసంస్థలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వక పై చదువులకు అనేక ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న 7500 కోట్లుకు పైగా పెండింగ్లో స్కాలర్షిప్లను విడుదల చేయాలని ఆయన అన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగాని కి 30 శాతం నిధులు కేటాయించి విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన అన్నారు. విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న విద్య రంగాన్ని బలోపేతం చేయాలని విద్య రంగానికి సరైన నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విశ్వ విద్యాలయాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, టీచింగ్, నాను టీచింగ్ పోస్టులు భర్తీ చేయడం వదిలేసారు . విశ్వవిద్యాలయాల్లో కనీస సౌకర్యాలు లేకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు కాపాడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . అమెరికాలో భారత పౌరులపై ట్రంపు చేసే దుశ్చర్య ను దేశ ప్రజలంతా ఖండించాలని ప్రధానమంత్రి మోడీ స్పందించి భారత పౌరులకి రక్షణ కల్పించాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా విద్యాశాఖ మంత్రిని నియమించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ని విడుదల చేయకుండా కాలయాపన చేస్తే రాష్ట్రంలో మరో విద్యార్థి ఉద్యమం చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ నీ ఆయన హెచ్చరించారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి శిక్షణా తరగతులు.

జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 12,

గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి తెలిపారు. జిల్లాలో రెండవ విడత సాధారణ ఎన్నికలు సర్పంచి మరియు వార్డ్ గ్రామ పంచాయతీల ఎన్నికకు సంబంధించి పోలింగ్ లో పాల్గొనే రిటర్నింగ్ అధికారులు మరియు సహాయ రిటర్నింగ్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశాల మేరకు, ఎన్నికల నియామావళిని అనుసరించి మొదటి విడత శిక్షణా తరగతులు ఈ నెల 13వ తేదీ కొత్తగూడెంలోని జడ్పీ హెచ్ ఎస్ ఆనంద ఖని మార్వాడి క్యాంప్ నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించ బడుతుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో రిటర్నింగ్ అధికారులు మరియు సహాయ రిటర్నింగ్ అధికారులు 350 మంది మరియు ఎంపోటీలు 46 మంది శిక్షణ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు.

## ముస్తాబవుతున్న గిరిజన మ్యూజియం.

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 12,

ఐటీడీఏ ప్రాంగణంలో పర్యాటకుల కోసం ముస్తాబు చేస్తున్న గిరిజన మ్యూజియం గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలతో పాటు పూర్తిస్థాయిలో హరిత వనంగా సోబిల్లెల చూపరులకు ఆకట్టుకునే విధంగా డిజైన్ గా రూపుదిద్దుకునేలా ఏర్పాట్లు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

బుధవారం మ్యూజియం కమిటీ సభ్యులతో కలిసి మ్యూజియ మును సందర్శించి మ్యూజియం పరిసరాలలో ఏర్పాట్లు చేసే వివిధ రకాల పూలు మరియు షోకేజ్ చెట్లు, పచ్చటి నారుతో డిజైన్ గా వివిధ భంగిమలతో తయారుచేసిన కళాకృతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంటేషన్ ఏర్పాటు కొరకు తీసుకువచ్చిన పూల చెట్లను సెల్ఫీ పాయింటు మరియు మంచే, నిర్మాణం చేపట్టిన గుడిసెల ముందు అందంగా అమర్చాలని అలాగే బోటింగ్ చేసే ప్రదేశంలో సేఫ్టీగా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టి పూర్తిగా చదును చేయాలని, సందర్శకులు కూర్చొని బోటింగ్ తిలకించడానికి డైనింగ్ టేబుల్స్ మరియు కుర్చీలు వెదురుతో తయారు చేసినవి ఏర్పాటు చేయాలని, మంచే పై కూడా వెదురుతో తయారుచేసిన డైనింగ్ సెట్ కుర్చీలు అందంగా అమర్చాలని, గిరిజన మహిళలు, గిరిజన రైతులు వ్యవసాయ పద్ధతులు, వారి జీవన విధానాలు, సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన పెయింటింగ్స్ 15 రోజులలో పూర్తయ్యే విధంగా చూడాలని, బాక్స్ క్రికెట్ కోసం ఏర్పాటు చేస్తున్న గ్రౌండ్ నిర్మాణం పనులు ప్రారంభించాలని అన్నారు. ప్లాంటేషన్ ఏర్పాటు కొరకు తీసుకువచ్చిన పూల చెట్లను మరియు వివిధ భంగిమలతో తయారుచేసిన కళాఖండాలను పర్యాటకులు చూసి సెల్ఫీ ఫోటోలు దిగే విధంగా అమర్చాలని ఉద్యానవనాధికారికి సూచించారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డి ఈ హరీష్, టి ఏ శ్రీనివాస్, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, క్రాఫ్ట్ టీచర్లు సరస్వతి, సునంద తదితరులు పాల్గొన్నారు.

## 1021 కంటి ఆపరేషన్లు నిర్వహించిన స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం.

- తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి చైర్మన్ పొదెం వీరయ్య.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 12,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి అధ్వర్యంలో ఎస్ఆర్ఎ, వాసవి అసోసియేషన్ యుఎస్ఎ. వారి సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరములో ఆఖరి బ్యాచ్ (26వ)లో భాగంగా నేడు 55 మంది ఎంపిక అయిన రోగులను ప్రఖ్యాతి చెందిన 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్లో ఆపరేషన్లు నిర్వహించేందుకు తరలించినారు. ఈ కార్యక్రమమునకు పొదెం వీరయ్య ముఖ్య అతిధిగా పాల్గొని అంధత్వ నివారణ కొరకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడి, వారికి కావలసిన పూర్తి సహకారం అందజేస్తామని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో భాగంగా డా.ఎస్.ఎల్. కాంతారావు డిస్ట్రిక్ కో–ఆర్డినేటర్, ప్రోగ్రాం చైర్మన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వారి అనుమతితో, ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ భద్రాచలం బి.రాహుల్ సహకారంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి సారథ్యంలో ఈ కార్యక్రమమును నిర్వహించామని వారికి ధన్యవాదాలు తెలుపుతూ, నేటి వరకు 1021 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశామని, 600 మందికి కంటి అద్దాలు ఉచితంగా అందజేశామని తెలిపినారు. ఈ కార్యక్రమానికి 168 మారుమూల గ్రామాల నుండి పేద రోగులు హాజరై పరీక్షలు చేయించుకుని పూర్తి కంటి చూపును పొందినారని డా. ఎస్.ఎల్.కాంతారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. ఎస్.ఎల్. కాంతారావు, రొటేరియన్. జి. రాజారెడ్డి, లయన్ వై. సూర్యనారాయణ, చారుగుళ్ళ శ్రీనివాస్, డా.వై. భాను ప్రసాద్, డా. వి. కామేశ్వరరావు, దుమ్ముగూడెం కాంగ్రెస్ మండల నాయకులు వీరమాచినేని వినీల్, గొల్లపూడి వరుణ్, శశిధర్ రెడ్డి మరియు మారుతి కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అలవాల సతీష్ మాదిగ ను పరామర్శించిన ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 12,స్థానిక భద్రాచలం ఉదయ్ హాస్పటల్ నందు చర్ల మండల ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు విహెచ్పీఎస్ గౌరవ సలహాదారులు అలవాల సతీష్ మాదిగ అనారోగ్య కారణం చేత హాస్పటల్లో చికిత్స పొందుతున్నారని తెలుసుకొని మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత బుధవారం ఉదయ హాస్పిటల్ కి వెళ్లి అలవాల సతీష్ మాదిగ వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలవాల సతీష్ మాదిగ చర్ల మండలంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నిర్మాణంలో క్రియాశీల పాత్ర పోషిస్తున్నాడని గౌరవ పద్మ మందకృష్ణ మాదిగ ఏ పిలుపునిచ్చిన ఆ పిలుపుకి కట్టుబడి ఉద్యమంలో తనదైన ముద్ర వేసుకొని పయనిస్తున్న సతీష్ మాదిగ ఆరోగ్యం క్షీణించడం బాధాకరమైన విషయం అని అన్నారు. సతీష్ మాదిగ ఆరోగ్యం త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలోకి అడుగు పెట్టాలని ఆశిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా మాదిగ పెరియార్, భద్రాచలం మండల సీనియర్ నాయకులు కోట ప్రభాకర్ మాదిగ, కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ జయదుర్గా సహిత పంచముఖ విస్వే శ్వరస్వామి వారి ఆలయం లో అన్నాభిషేకం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 12,భద్రాచలం పట్టణంలోని ఐటీడీఏ రోడ్లో ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్నటువంటి శ్రీ జయదుర్గా సహిత పంచముఖ విశేశ్వరస్వామి వారి ఆలయం, శివాలయం, నందు అయలూరి నీలకంఠ శర్మ, సుబ్రహ్మణ్య శర్మ (నాని బాబు) వార్ల ఆధ్వర్యంలో మాఘ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని

బుధవారం మధ్యాహ్నం స్వామి వారికి అన్నాభిషేఖం ఘనంగా నిర్వహించారు. తదనంతరం భక్తులందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామి వారి అన్నాభిషేకాన్ని తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు సేవించి అనంతరం అన్నాభిషేకం చేసినటు వంటి అన్నప్రసాదాన్ని భక్తులు అందరూ స్వీకరించినారు.

## శ్రీ శక్తి మాత ఆలయంలో 12వ వార్షికోత్సవం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 12.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని.

పుణ్యక్షేత్రమైన శ్రీ శక్తి మాత ఆలయంలో 12వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించినామని,మీడియా ద్వారా తెలిపినారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో వేద పండితులు కమలాకర్ శర్మ అనురాధ మనోరమ శ్రీనివాస్ గుప్త వరప్రసాద్ శర్మ దత్తాత్రేయ శర్మ రాకేష్ శర్మ లోకనాథ్ శర్మ పాల్గొని 12వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించినమని వచ్చిన భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు ఏర్పాటు చేసినామని,ఈసారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారి ఆశీర్వాదం పొంది మొక్కులు తీర్చుకున్నారని, వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ట్రస్టు వారు ఏర్పాటు చేసినారని, స్థానిక ఎమ్మెల్యే కూడా ఈ వార్షికోత్సవంలో పాల్గొన్నారని ఇంకా దాతల ద్వారా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని, మీడియా ద్వారా కోరినారు. ఈ వార్షికోత్సవంలో దేవనక అంజయ్య కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారని అన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత.

మాజీ జడ్పీటిసి వాకిటీ పద్మ అనంతరెడ్డి సౌజన్యంతో.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 12. అరూరు గ్రామంలో ఇటివల అనారోగ్య కారణాల వల్ల సుంకిశాల పరమేశ్ మరియు అతని తండ్రి సుంకిశాల యాదయ్య మరణించారు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తు 25000 ఇరవై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని %ణజజ% ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి అందజేశారు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 35000 ముఫై ఐదు వేయిలు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ వలిగొండ %్గూజ% వాకిటి పద్మ అనంత రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, మచ్చ గిరి గుట్ట డైరెక్టర్ కోడితల కరుణాకర్ ,యాదవ సంఘం అధ్యక్షుడు కసిరబోయిన లింగయ్య, దమెర అంజయ్య , జకిడి మలరెడ్డి,సాయి రెడ్డి, బుర్ర శీను,బుర్ర శ్రీ శైలం,రెబస్ సత్తయ్య , మర్రి ముత్యాలు, చెమయ్య, చంద్రయ్య వేముల ఎటయ్య, కసిరబోయిన నరసింహ , కోలురి రామచంద్రం ,కోలురి వినోద్, ,%ఎష్ట్ర%.సీను, వేముల రమేష్, ఎర్ర సాయి,మాటురి మెగులయ ,రెబస్ నరేష్, ఐలపాక స్వామి, కోపుల దాసు, నల సత్తయ్య,జినుకల మల్లేష్ బండ లింగ స్వామి,జకిడి శీను ,భోగారం కిష్టయ్య,నరాల మాలయ్య సుల్తాను,షరిపు,జినుకల బాల నరసింహ, వేముల నరసింహ, పోలపాక బుర్ర శ్రీకర్, సుంకిశాల వెంకటేష్,నరసింహ ,పోలపాక కూమర్,%ఎ%.సాయిలు %దీ%.అంజయ,మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోరా ?

- ప్రభుత్వ స్థలమని తేల్చిన అధికారులు మరి చర్యలు ఎందుకు తీసుకోరు ?
- ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడంపై అధికారులు చర్యలు తీసుకునేది ఎప్పుడు ?
- పలు దినపత్రికల్లో ప్రచురిస్తున్నప్పటికీ అక్రమ కట్టడాన్ని ఆపలేక పోయిన అధికారులు
- ప్రభుత్వ స్థలంలోనే కట్టడం అని తేల్చినాక ఫుట్ పాత్ ఆక్రమిస్తూ రోడ్డు దాకా నిర్మాణం
- ప్రశాంత్ నగర్ ప్రభుత్వ స్థలంలో నిర్మించిన కట్టడం కూల్చేదెప్పుడు ?



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఫిబ్రవరి 12,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ప్రశాంత్ నగర్ గ్రామ పంచాయతీ నేషనల్ హైవే రోడ్డు ప్రక్కన గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రభుత్వ స్థలంలో కట్టడం మొదలుపెట్టారు. ఆనాడే రెవిన్యూ సిబ్బంది స్పందించి ఇది ప్రభుత్వ స్థలమని బోర్డు పెట్టడం జరిగింది. దాన్ని ధిక్కరిస్తూ అక్రమ నిర్మాణ దారులు భవనాన్ని నిర్మించారు. నిర్మించారు కానీ దాని ప్రారంభోత్సవం చేయలేకపోయారు ఎందుకంటే అది ప్రభుత్వ స్థలంలో కట్టారు కాబట్టి దానికే ఎటువంటి అనుమతులు లేవు. ఆనాటి సెక్రటరీ వారికి ఎటువంటి ఎన్ఓసి కూడా ఇవ్వలేదు దీనితో నిర్మాణం మూడు సంవత్సరాలుగా ఖాళీగానే ఉండడం జరిగింది. ఏమి జరిగిందో ఏమో కానీ గత ఆరు నెలల క్రితం హోటల్ పెట్టుకోవడం అనుమతులు లేకుండానే పెట్టడం జరిగింది. మరి ప్రభుత్వ స్థలమే అని తెలిసి దాని నిర్మాణదారులు నేషనల్ హైవే రోడ్డు వరకు నిర్మాణాన్ని మరలా చేపట్టడం జరిగింది. నేషనల్ హైవే రోడ్డు పక్కనే వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ స్థలం అని తెలిసిన తర్వాత కూడా ప్రభుత్వ అధికారులు ఎందుకు దానిని స్వాధీనపరచుకో లేకపోతున్నారు తెలియాల్సి ఉంది. ప్రభుత్వ స్థలమే అని కలెక్టర్ కి సమర్పించారు మరి కలెక్టర్ దగ్గర నుంచి ఏమైనా ఆదేశాలు రావాలా తెలియాల్సి ఉంది. ఏది ఏమైనాపటికి ప్రభుత్వ స్థలంలో నిర్మాణమై తెలిసిన తర్వాత ఉపేక్షించడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రజల ఆడుకుంటున్నారు. ఆ ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటారా అని ప్రశాంత్ నగర్ గ్రామ ప్రజలు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆ ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటే ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు న్యాయం జరుగుతుందని ప్రజలు అనుకునే పరిస్థితి ఏర్పడుతుంది.

## చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడి పై దాడి అమానుషం

**దాడిని ఖండించిన తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్**



**సి.కె న్యూస్ షాద్ నగర్: ఫిబ్రవరి 12 :** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై జరిగిన దాడిని తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడిని అమానుషమైన మరియు దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా సమాజాన్ని భక్తి మార్గంలో నడిపించే అర్చకుడు పై ఈ దాడి జరిగినందుకు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనలో పాల్గొన్న వ్యక్తులను పోలీసులు కఠినంగా శిక్షించాలని మానపాటి ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు.

## చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన షాద్ నగర్ బ్రాహ్మణ సమాఖ్య....!

**ధర్మ పరిరక్షణ పేరుతో ఇలాంటి సంఘటనలు జరగడం అమానుషం**



**సి కే న్యూస్ షాద్ నగర్ : ఫిబ్రవరి12:**
షాద్ నగర్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు జి వెంకటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో చిలుకూరు బాలాజీ అర్చకుడు రంగరాజన్ పై దాడిని తీవ్రంగా ఖండించిన షాద్ నగర్ బ్రాహ్మణ సంఘము సభ్యులు. ఈ సందర్భంగా షాద్ నగర్ బ్రాహ్మణ సంఘము అధ్యక్షులు వావిలాల సుజీవన్ అధ్యర్యంలో స్థానిక రామ మందిరం లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది దురదృష్టకరమైన సంఘటన అని ధర్మ పరిరక్షణపై దాడిగా భావించాలని ఈ దాడిలో పాల్గొన్న వాళ్లందర్నీ కఠినంగా శిక్షించాలని నిజాలు నిగ్గు తేల్చాలని ఈ దాడిని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని తెలిపారు. రామరాజ్యం ఆర్మీ పేరిట దుండగులు ఇలాంటి చర్యలకు పాల్పడితే క్షమించేది లేదని ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావతం కాకుండా జాగ్రత్త వహించాలని ఇలాంటి సంఘటనలు సమాజానికి చాలా ప్రమాదకరమని తెలియజేశారు. ఇంకోసారి ఇలాంటి సంఘటన లు మళ్ళీ పునరావృతం అయితే బ్రాహ్మణ సంఘము అధ్యర్యంలో పెద్దఎత్తున నిరసనలు తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటేశ్వరరావు తో పాటు షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు సుజీవన్,రాజశేఖర్ శర్మ, వెంకట చారి,సుకుమార్, కృష్ణమోహన్,కోశాధికారి వేణుగోపాల కృష్ణ, శ్రీకాంత్,వంగిపురం శ్రీనివాస్,గజేంద్ర గారు ఉమా శంకర్, కిరణ్ కుమార్ శర్మ, వెంకటరమణ,సుదర్శన్ రావు,సంతోష్ కుమార్ శర్మ, సుదర్శన్ రావు,వెంకటాచారి,రాజగోపాల్,పూర్ణచంద్ర రావు,శ్రీ హర్ష, దివ్య సాయి పంతులు, కిరణ్ కుమార్ చార్యులు అలాగే మహిళా అధ్యక్షురాలు.సంయుక్త, మాత శ్రీ జానకమ్మ,వీణ,కమలమ్మ,తదితరులు పాల్గొనడం జరిగింది

# కులగణన విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసింది

**56% ఉన్న బీసీలను 42% నికి తగ్గించడం బాధాకరమైన విషయం**

**రాష్ట్రంలో క్రిస్టియన్లను గుర్తించలేకపోవడం మరో విశేషం**

**బీసీ ముస్లింలు అని బీసీలను అవమానపరచడం సరికాదు**

**భారతీయ జనతా పార్టీ యువ నాయకులు కుమ్మరి మహేష్ గారు మాట్లాడుతూ**



**సి కే న్యూస్ షాద్ నగర్ : ఫిబ్రవరి 12:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన విషయంలో బీసీలకు తగిన న్యాయం చేయలేకపోవడం కాంగ్రెస్ పార్టీ చేతగానితనానికి నిదర్శనమని మరియు బీసీలకు అన్యాయం చేసిన ప్రభుత్వంగా కాంగ్రెస్ మిగిలిపోతుందని కుమ్మరి మహేష్ గారు అన్నారు.
గత ప్రభుత్వంలో 56% చూపించిన బీసీలను ఈ ప్రభుత్వం 42% నికి ఎలా తగ్గిస్తుంది అని ప్రశ్నించారు. ఇది కచ్చితంగా బీసీలకు న్యాయం చేసి వారిని అవమానపరిచినట్టు కాదా, ఎవరి మెప్పుకోసం లెక్కలు తారుమారు చేశారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో క్రిస్టియన్లను గుర్తించలేకపోవడం మన దురదృష్టకరమని అన్నారు. క్రిస్టియన్లను కూడా బీసీ లో కలిపి బీసీలకు అన్యాయం చేస్తున్నారు. మైనారిటీలను బీసీ ముస్లిం అనే పేరుతో బీసీలలో కలిపి రిజర్వేషన్ల కోసం, వారి ఓటు బ్యాంకు కోసం మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది. కులగణన విషయంలో బీసీలకు తగిన న్యాయం చేసే వరకు వదిలె ప్రసక్తే లేదు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీలు, కాంగ్రెస్ ప్రభుత్వానికి కచ్చితంగా తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉంది. అని భారతీయ జనతా పార్టీ నాయకులు కుమ్మరి మహేష్ అన్నారు.

## రీ సర్వే, రెవెన్యూ అంశాలపై తహశీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన....జిల్లా జాయింట్ కలెక్టర్



**సి కే న్యూస్ ఎమ్మిగనూరు టౌన్, ఫిబ్రవరి 12,** ఎమ్మిగనూరు మండలంలో రీ సర్వే పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నికైన కడిమెట్ల గ్రామంలో జరుగుచున్న రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో బుధవారం కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య తనిఖీ చేసి,పరిశీలించారు. అనంతరం రీ సర్వే, రెవెన్యూ సంబంధించిన అంశాలపై ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయంలో సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ
ఎమ్మిగనూరు మండలంలో రీ సర్వే పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నికైన కడిమెట్ల గ్రామంలో జరుగుచున్న రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించానని,
తొందర్లోనే గ్రౌండ్ స్రుటి మొదలు కాబోతోందని,దానికోసం షెడ్యూల్ వేసి ప్రజలకు ముందస్తు నోటీసులు ఇచ్చి, ఆ నోటీసులులో ఇచ్చిన తేది, టైమ్ ప్రకారం ఫీల్డ్ లో రీ సర్వే చేయాలని సూచించానని తెలిపారు. అలాగే ప్రజలు అభిప్రాయం,ఐ వి ఆర్ ఎస్ ఫీడ్ బ్యాక్,రెవిన్యూ సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా, లేదా అన్న అంశాలపై చర్చించినట్లు తెలిపారు.రీ సెంట్రేషన్ డ్రైవ్,గవర్నమెంట్ జిఓ 2730 ప్రకారం ప్రభుత్వ భూములు ,పెంక్షన్ లు,ఇళ్ళ నిర్మాణం కొరకు గ్రామాల్లో
మూడు సెంట్లు, పట్టణ ప్రాంతం లో రెండు సెంట్లు అర్హత కలిగిన లబ్ధిదారుల ఎంపిక చేయడం,ప్రభుత్వ భూములన్నిటీని వెరిఫికేషన్ చేయాలని సూచనలు ఉన్నాయని తెలిపారు.దాని ప్రకారం సూచనలు ఇచ్చామని తెలిపారు.సంబంధిత అధికారులతో అన్ని సూచనలు ఇచ్చామని తెలిపారు.అన్నిటికి ప్రజలు సంతృప్తికరంగా ఉండాలన్నదే
ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇలా అన్ని అంశాలు పై మండల అభివృద్ధి పై సమీక్ష చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా సర్వేయర్, ల్యాండ్, రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ముని కన్నన్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాస రాజు, తహసిల్దార్ శేష ఫణి, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ జ్యోతిర్మయి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగుల కు క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించిన కొత్తగూడెం ఏరియా యాజమాన్యం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 12,**
కొత్తగూడెం ఏరియాలోని ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగుల కు క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించారు. క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు 84 మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకున్న గా వారి యొక్క అర్హత, కేటగిరి, పదవిని బట్టి పూర్తి పారదర్శకతతో వారికి క్వార్టర్స్ ను కౌన్సిలింగ్ ను నిర్వహించి వారికి క్వార్టర్స్ ను కేటాయించారు. 84 దరఖాస్తులకు గాను 39 మంది వారి అర్హతకు తగిన క్వార్టర్స్ ను తీసుకోగా, 07 మంది కౌన్సిలింగ్ కి హాజరై క్వార్టర్స్ తీసుకోలేదు మరియు 38 మంది కౌన్సిలింగ్ కు హాజరు కాలేదు.
ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ ఎస్ ఓ టు జిఎం ఎం. వెంకటేశ్వర రావు,తో పాటు కొత్తగూడెం ఏరియా ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ లక్ష్మణమూర్తి, ఇంచార్జ్ సివిల్ డిపార్ట్మెంట్ రాజారామ్ మరియు సీనియర్ పిఓ ఎం.మురళి, జి సంఘమిత్ర, మరియు ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది మరియు క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 12,**
జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి జన్మదినంలి సందర్భంగా రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కొత్తగూడెం పట్టణంలోని మేదర బస్తిలో మురళి గృహంలో కొత్వాలతోపాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కలిసి,ఆయనను బొకే, శాలువాలతో సత్కరించారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, నాయకులు దారా చిరంజీవి, వాసుమల్ల సుందర్ రావు, సుందర్ లాల్, కోటి, పూర్ణ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పంపాన ఆనంద్ ఆద్వర్యంలో వృద్దులకు నిరుపేదలకు అన్నదానం పండ్లు పంపిణీ



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఫిబ్రవరి 12 :** కే ఆర్ ఎం కోలనీ, కల్లూరీ వంశస్తులు,స్వర్గీయ కల్లూరి సూరిబాబు జ్ఞాపకార్ధం,వృద్దులకు,నిరుపేదలకు అన్నదానం, పండ్లు, పంపిణీ. సమాజ సేవకుడు. పంపాన ఆనంద్,ఆద్వర్యంలో,విశాఖపట్నం రెడ్ క్రాస్ సొసైటీ నిరాశ్రాయుల వసతి నందు నిరుపేదలకు,వృద్ధులకు,అనాధలకు అన్నసమర్పణ, పళ్ళు, అందజేయడంమైనది. ఈ కార్యక్రమం లో వారి కల్లూరి ఈశ్వరమ్మ, కుమారులు, నాగరాజు, చంద్రరావు, కోడళ్ళు, గాయత్రీ, ప్రమీల, కుమార్తె ,అల్లుడు పంపాన రాజేష్ , సుధారాణి,మనవలు, సత్య మాధవ్, గణేష్ తన్విక్, మనుమరాలు ధార్మిక, కార్తీక,సొసైటీ నిర్వాహకులు మురళి పాల్గొన్నారు.

## దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలాలి



**వేములపల్లి సీకే న్యూస్ ఫిబ్రవరి12:** ఉమ్మడి నల్గొండ జిల్లాలో జరిగే అతిపెద్ద జాతర పెద్దగట్టు జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని వేములపల్లి మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు ఇట్టి జాతరకు సబదించిన వాల్ పోస్టర్ ను యాదవ సంగం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్,వేములపల్లి యాదవ సంఘం నాయకులు జవాజి సత్యనారాయణ,చిర్ర వీరస్వామి,చిర్ర సాంబమూర్తి,గుండెబోయిన లక్ష్మయ్య జడమట్టయ్య,జడ మల్లయ్య,చల్ల కృష్ణయ్య గుండెబోయిన సైదులు,జడ సతీష్ గుండెబోయిన మల్లయ్య పాల్గొన్నారు ఈనెల16 నుంచి 20 వరకు జరుగు పెద్ద గట్టు జాతరను విజయవంతం చేయాలని కోరారు

# సీకే న్యూస్ కథనానికి స్పందించిన CM...





- "చిన్న ఆన్లైన్ సమాచారానికి అక్రమార్కులకి హడలు.. అధికారులకు చెమటలు."
- "ఎన్నడూ లేని విధంగా క్షేత్రస్థాయిలో మైనింగ్ ఆకస్మిక తనిఖీలు.."
- "రాష్ట్ర వ్యాప్తంగా మైనింగ్ అక్రమాలపై అధికారుల ఉక్కుపాదం..."
- "నిద్రమత్తును వీడిన ఆ జిల్లా మైనింగ్ శాఖ.."
- "మైనింగ్ అక్రమాలను ప్రోత్సహించే అధికారులకు శిక్ష తప్పదు.. "
- "శ్రీ శ్రీ పొట్టి శ్రీరాములు ఉదాహరణ సామెత :- గురిగళ్ళవాడు కావలెను కానీ, ఎరకల వాడైతే నేమి.."

"ములుగు జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి భార్గవ్"తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత బి. ఆర్.ఎస్. ప్రభుత్వం గిరిజన షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసులు లబ్ధి పొందాలని.. ఇసుక సొసైటీలను ప్రవేశపెడితే.. అదికాస్త అధికారుల తప్పిదాల వల్ల రైజింగ్ కాంట్రాక్టర్ల అధిక సంపాదనకు అడ్డాగా మారింది.. ములుగు జిల్లా వ్యాప్తంగా ఇసుక సొసైటీలలో జరుగుతున్నటువంటి అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక కథనం తో జిల్లా వ్యాప్తంగా సి కె న్యూస్ బృందం ఒక ప్రత్యేకమైన కథనాన్ని ప్రారంభించింది... నిద్రమత్తులో ఆ జిల్లా మైనింగ్ శాఖ.. అనే కథనానికి నూతనంగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి స్పందించడంపై ప్రతిపక్ష పార్టీ నాయకులు అంతా ముక్కు మీద వేలు వేసుకునే విధంగా, నేడు రాష్ట్రవ్యాప్తంగా మైనింగ్ అక్రమాలపై చర్యలు చేపట్టారు.. అధికార ప్రభుత్వం స్పందించింది. అమాయక గిరిజనులను మోసం చేసి ఇసక సొసైటీలలో అక్రమాలకు పాల్పడితే" చర్యలు తప్పవు అనే మాటకి నిలువెత్తు నిదర్శనంగా రాష్ట్రవ్యాప్తంగా మైనింగ్ శాఖను పరుగులు పెట్టించింది నేటి కాంగ్రెస్ ప్రభుత్వం... ఈ నేపథ్యంలో గిరిజన బిడ్డలతో సహా గిరిజన సంఘ నాయకులు అంతా కూడా వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు .. ప్రజా వారధిగా ప్రజా సమస్యలపై పని చేస్తున్నటువంటి సీకే న్యూస్ ఛానల్ ని పలువురు అభినందించారు.. ఇకనుంచి ఇసుక సొసైటీలలో ఎలాంటి అక్రమాలు జరిగిన.. పోలీస్ శాఖ కూడా సమాచారం అందించగలరు అనే విధంగా ఈరోజు ములుగు జిల్లా ఎస్పీ శబరిస్.. మాటలు ఉన్నాయి. ఇకనుంచి గిరిజనుల పేరుతో ఏర్పడినటువంటి ఇసుక సొసైటీలలో గిరిజనులు మాత్రమే ఉండాలని.. ఆదివాసి బిడ్డలకు మాత్రమే లబ్ధి చేకూరే విధంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుక రీచులపై ఒక ప్రత్యేకమైన స్పష్టబద్ధమైన నిర్ణయాలు తీసుకోబోవుందని.. ఈరోజు తనిఖీలలో పాల్గొన్న అధికారులు పేర్కొన్నారు...

## ప్రజలకు ఇబ్బంది కలగకుండా వీధి కుక్కల నియంత్రణకు చర్యలు..






చిలకలూరిపేట ఇంచార్జ్ సి కే న్యూస్ ఫిబ్రవరి 13 పల్నాడు జిల్లా

దీర్ఘ కాలంగా పట్టణ ప్రజలను ఇబ్బంది పెడుతున్న వీధి కుక్కల సమస్యకు ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు చెక్ పెట్టారు.మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు చూపిన ప్రత్యేక చొరవతో బుధవారం నాడు పట్టణ ప్రజలకు వీధి కుక్కల బారి నుండి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్నేహ యానిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ హర్యానా వారి ఆధ్వర్యంలో యానిమల్ బర్త్ కంట్రోల్,యాంటీ రేబీస్ కార్యక్రమాన్ని పట్టణంలోని పురుషోత్తమ పట్నం,శాంతి నగర్,సుభాని నగర్, సుబ్బయ్య తోట తదితర ప్రాంతాల్లో చేపట్టారు.

ఏజెన్సీ వారు పట్టుకున్న వీధి కుక్కలను పై అధికారుల సూచనల మేరకు కుక్కల సంతాన నిరోధానికి, అలాగే యాంటీ రేబీస్ టీకాలు వేసేందుకు ఒంగోలు తరలించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీ హరిబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో శానటరీ ఇనస్పెక్టర్లు రమణరావు, సునీత,మేస్త్రీలు,సచివాలయ సెక్రటరీ లు పర్యవేక్షించారు.

## ఏపీ ప్రైవేట్ హాస్పిటల్స్ కాంపౌండర్, నర్సుల అసోసియేషన్ రాష్ట్ర కమిటీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన గ్లోబల్ ల్యాబ్ చైర్మన్ లక్ష్మణ్



చిలకలూరిపేట ఇంచార్జ్ సి కే న్యూస్ ఫిబ్రవరి 13 పల్నాడు జిల్లా

గుంటూరు సిటీ ల్యాబ్ అండ్ ఎక్సరే అసోసియేషన్ అధ్యక్షులు గా పనిచేస్తూ ఎంతోమందికి తనదైన శైలిలో సహాయ సహకారాలు అందిస్తూ, పేరు ప్రఖ్యాతలుగాంచిన మద్ది కాయల వెంకట లక్ష్మణ్ తన సంస్థ అయినా గ్లోబల్ ల్యాబ్ ను ఒక గొప్ప సంస్థగా తయారుచేసి ఎంతో మందికి జీవనోపాధి కల్పిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు.. అలాగే లక్ష్మణ్ మాట్లాడుతూ ఏపీ ప్రైవేట్ హాస్పిటల్స్ కాంపౌండర్, నర్సుల అసోసియేషన్ రాష్ట్ర స్థాయి క్యాలెండర్ ను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని చెబుతూ బడుగు ,బలహీన వర్గాలకు సంబంధించిన వారు చాలామంది ఈ వృత్తిలో కొనసాగుతూ ఎంతో మందికి సేవ చేస్తున్నారు అనడానికి ఒక ఎగ్జాంపుల్ కరోనా లాంటి మహమ్మారి వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతుంటే వారు దగ్గరికి రావడానికి భయపడుతుంటే కేవలం సేవాపరమైన వృత్తిలో కొనసాగటం వలన వారు కుటుంబాన్ని పక్కనపెట్టి మేమున్నాం అంటూ ముందుకు వచ్చి రోగులకు దగ్గరగా ఉండే సేవ చేసిన వారే ఈ కాంపౌండర్ ,నర్సులు అలాంటి వారికి ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించినప్పుడే ఈ వృత్తిలో వారు రాణించగలుగుతారని అన్నారు. ఈ అసోసియేషన్ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి నా వంతు నేను కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఒంగోలు లక్ష్మీనాచారి, సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ వైద్యసేవ పురస్కారం అందుకున్న కాసం లింగయ్య



చౌటుప్పల్. ఫిబ్రవరి12. సి కే న్యూస్ : చౌటుప్పల్ మండల 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కాసం లింగయ్య పేషెంట్ లకు మెరుగైన వైద్య సేవలు అందించినందుకుగాను ఉత్తమ వైద్య సేవ పురస్కారం అందుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో 108 జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్, ఈఎంఈ మహేష్ లు స్టార్ ఉత్తమ అవార్డును అందించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో 108 అంబులెన్సు పైలెట్ వెంకటేష్,పైలెట్ అభిలాష్ ఈఎంటి విశ్వం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాసం లింగయ్య మాట్లాడుతూ.. తనకు ఉత్తమ పురస్కారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థులక ప్రతిభ

- రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ స్పెల్ బి పోటీల్లో బహుమతులు
- అభినందించిన ఉపాధ్యాయ బృందం



నర్సంపేట సి కే న్యూస్ :రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ స్పెల్ బి పోటీల్లో విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థులు అపూర్వ ప్రతిభను కనబరచి నగదు బహుమతులను సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు.నిన్న సాయంత్రం హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో వివిధ జిల్లాల నుంచి దాదాపు 70 పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా విజ్ డమ్ హై స్కూల్ కు చెందిన 10వ తరగతి విద్యార్థి అల్లి అర్జున్ రాష్ట్రస్థాయిలో సూపర్ సీనియర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి 10,116 రూపాయల నగదు బహుమతితో పాటు ట్రోఫీ సాధించగా, ఇదే సూపర్ సీనియర్స్ విభాగంలో 9వ తరగతికి చెందిన దీపక్ తృతీయ స్థానంలో నిలిచి 2,116 రూపాయల నగదు బహుమతితో పాటు ట్రోఫీ, జూనియర్స్ విభాగంలో 3వ తరగతికి చెందిన రాయిడి హిమచరితా రెడ్డి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి 5,116 రూపాయల నగదు బహుమతి తో పాటు ట్రోఫీ ని కైవసం చేసుకోవడం జరిగింది. వీరితోపాటు 10వ తరగతి సాయికిరణ్, 7వ తరగతి రిత్విక, సమన్విత, 6వ తరగతి సాఫిన్, 3వ తరగతి వాత్సల్య, 2 వ తరగతి అర్జున్ కృష్ణ లు ప్రోత్సాహక బహుమతులను సాధించడం జరిగింది. ఈ బహుమతులను ప్రముఖ సినీ గేయ రచయిత, ప్రజా కవి జయరాజ్, గేయ రచయిత యస్బాల్, అక్షర నిర్మాణం ఫౌండేషన్ చైర్మన్ మంచాల నాగరాజు, నిర్మలా రాజన్ అందించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరచి పాఠశాల ప్రతిష్టను ఇనుమడింపజేసిన విద్యార్థులను గైడ్ టీచర్ వీరభద్రయ్య, రాజేంద్రప్రసాద్, చెన్నస్వామి, దివ్య జ్యోతి, పృథ్వి, సునీతను పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్,అకాడమిక్ ఇన్చార్జి నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తాన, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## ఎస్సీ కులగణన జాబితా నుండి మాదాసి కురువ, మదారి కురువలను తొలగించాలి....కెవిపిఎస్ డిమాండ్.



ఎమ్మిగనూరు టౌన్, సి కే న్యూస్ ,రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ కుల గణన జాబితాను ఈనెల 26న గ్రామ,వార్డు సచివాలయాల బోర్డులలో ప్రదర్శించిన జాబితా నుండి మాదాసి కురువ, మాదారి కురువ ల పేరుతో నమోదైన బీసీ (బి) కురుబ పేర్లను వెంటనే తొలగించి ఎస్సి ఉప కులాలకు న్యాయం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపి ఎస్ ) మండల ఉపాధ్యక్షులు, సుమాల ఆంథోని, సుమాల రాజు, ఎం గుండప్పలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజాన్ మిశ్రా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆదేశాల మేరకు ఎస్సీ కుల గణన జాబితాను సచివాలయాలలో ఈనెల 26న ప్రదర్శించడం జరిగిందని, అయితే ఈ జాబితాలో ఈ ప్రాంతంలో నివాసం లేనటువంటి మాదాసి కురువ, మదారి కురువల పేరుతో బీసీ బీ జాబితాలో ఉన్న కురుబ లు నమోదు చేసుకోవడం విచారకరమని దీన్ని ఎస్సి 59 ఉపకులాలు తీవ్రంగా వ్యతిరేకించి అభ్యంతరం తెలపాలని కోరారు. గతంలో ఉప కులాలపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జే.సి.శర్మ తేది:17-6-2020 న 16 ఉప కులాలను తొలగించాలని ఇందులో మాదాసి కురువ, మాదారి కురువలు రాష్ట్రంలో లేరని నివేదికను సమర్పించినట్లు తెలిపారు. అయితే పాలకులు ఓట్ల కోసం మాదాసి కురవలు ఎస్సీ ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని 2022 సంవత్సరంలో జీ.వో.ఎం.ఎస్. నెంబర్ 53 జారీ చేయడం దళితులను మోసగించడమేనని ఆవేదన చెందారు. గ్రామాలలో మాదాసి కురువ, మాదారి కురువలు ఉంటే కుల ధ్రువీకరణ పత్రములు ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరం లేదని కానీ గ్రామాలలో లేని కులాలకు కుల ధ్రువీకరణ పత్రం ఎలా మంజూరు చేస్తారని అధికారులను ప్రశ్నించారు. ఎస్సీలలో ఉన్న ఉప కులాలకు ధ్రువీకరణ పత్రములు ఇవ్వమంటే తగాదాలు సృష్టించి జాప్యం చేస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని,లేని కులాలకు ఇవ్వడం అంటే ఇది ఎలా సామాజిక న్యాయం అవుతుందని ఆవేదన చెందారు. ఇందుకోసం ఎస్సీ 59 ఉపకులాలు లోని విద్యావంతులు, నాయకులు చొరవ చూపి సచివాలయాల దగ్గర జాబితాలను తీసుకొని మాదాసి కురువ, మదారి కురువల పై అభ్యంతరం తెలుపుతూ సంబంధిత అధికారులకు ఫిర్యాదు , చేయాలని పిలుపునిచ్చారు, అనంతరం సమస్యలతో కూడినటువంటి వినతి పత్రం ను కర్నూలు జిల్లా సబ్ కలెక్టర్, బి నవ్య కు అందజేశారు . ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నందవరం మండలంలో ఉన్న రెయిన్బో పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- విద్యాధికారులు పట్టించుకోవడం లేదు
- జాయింట్ కలెక్టర్ నవ్య కి వినతిపత్రం అంద చేసిన విద్యార్థి సంఘం నాయకులు



నందవరం మండలం సి కే న్యూస్

నందవరం మండలం కేంద్రం లో ఇష్టానుసారంగా విద్యార్థులు ను ఆటోల్లో, వ్యాన్లో తరలిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై ముఖ్యంగా రెయిన్బో పాఠశాల పై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఆర్పీ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది, ఆర్యూ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్లు జాయింట్ కలెక్టర్ నవ్య గారికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందవరం మండలంలో ప్రైవేట్ పాఠశాలలో సరైన అనుమతులు లేని వాహనాలు లో మరియు బయట వాహనాల లో విచ్చలవిడిగా విద్యార్థులను తరలిస్తునారు అని, ఈ విషయం పై చాలా సార్లు ఏం ఆర్ ఓ,ఏం ఈ ఓ లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం కే మద్దత్తు తెలుప్తున్నారు. ఇప్పటికి ఈరోజు వరకు కూడా విద్యార్థులను ఆటోల్లో, వ్యాన్లో తీసుకువెళ్తున్నారు అని విద్యార్థులకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే దానికి మండలం అధికారులు కారణం అవుతారు అని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. అనంతరం జే సి నవ్య గారు సానుకూలంగా స్పందించి ప్రైవేట్ పాఠశాలపై మరియు ఏం ఈ ఓ పై కఠిన చర్యలు తీసుకుంటాం అని విద్యార్థి సంఘాలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో నాయకులు రమేష్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల మరణానికి బర్డ్ ఫ్లూయే కారణం...

ఆంధ్రప్రదేశ్ కోళ్ల ఆకస్మిక మరణాలకు కారణం తెలిసింది. గోదావరి జిల్లాల్లో గత కొద్ది వారాలుగా లక్షల సంఖ్యలో కోళ్లు చనిపోవడంతో కలకలం రేగింది. ఏపీ తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వైరస్ ప్రభావంతో భారీగా కోళ్లు చనిపోయాయి. ఖమ్మం, సత్తుపల్లితో పాటు ఉభయ గోదావరి జిల్లాల్లో పెద్ద సంఖ్యలో కోళ్లు చనిపోయాయి. ఈ క్రమంలో చనిపోయిన కోళ్ల నమూనాలను పశు సంవర్ధక శాఖ అధికారులు వ్యాధి నిర్ధారణ కోసం భోపాల్‌కు పంపించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని రెండు ప్రాంతాల్లో కోళ్ల మరణాలకు ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా (హెచ్‌ఎన్1 –బర్డ్ ఫ్లూ వైరస్‌ను గుర్తించారు. ఏపీలోని పలు ప్రాంతాల్లో చనిపోయిన కోళ్ల నుంచి తీసిన నమూనాలను మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఉన్న నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైసెక్యూ రిటీ యానిమల్ డిసీజెస్ పరీక్షలకు పంపారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరు, తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు అగ్రహారంలోని కోళ్ల ఫారంల నుంచి పంపిన నమూనాలు పాజిటివ్ గుర్తించారు. పశుసంవర్ధక శాఖ అధికారులు రెండు జిల్లాల్లోని కోళ్ల ఫారాల్లో కోళ్లను పూడ్చి పెట్టారు. కోళ్ల ఫారంలకు కిలోమీటరు దూరం వరకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. పరిసర ప్రాంతా ల్లో వైరస్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రెడ్ జోన్‌లో ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేవారు. కోళ్ల ఫారాల్లో పనిచే స్తున్న కార్మికుల ఆరోగ్య పరిస్థితిని గమనిస్తున్నారు. కోళ్లకు సంక్రమిస్తున్న వ్యాధులపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వ హిస్తున్నారు. ఏటా కొల్లేరు ప్రాంతానికి వివిధ దేశాల నుంచి వచ్చే వలస పక్షుల్లో ఉండే వైరస్ ద్వారా బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందినట్టు భావిస్తున్నారు. కొల్లేరుకు వచ్చిన పక్షులు నీటిలో రెట్టలు వేసే సమయంలో ఆ వైరస్ జలాశయాల్లోకి చేరు తోంది. నీటి ప్రవాహంతో కోళ్లకు సంక్రమిస్తున్నట్టు అంచనా వేశారు. నవంబరు, డిసెంబరు, జనవరి నెలల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటంతో వైరస్ వేగంగా వ్యాప్తి చెందిందని పశు సంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు. మొదట్లో చనిపోయిన వాటిని పూడ్చి పెట్టకుండా బయట పడేయడంతో వైరస్ వ్యాప్తి చెందినట్టు గుర్తించారు. ఉష్ణోగ్రతలు 32 నుంచి 34 డిగ్రీల మధ్య ఉంటే బర్డ్ ఫ్లూ వైరస్ జీవించలేదని ప్రస్తుతం రాష్ట్రంలోని అధిక శాతం ప్రాంతాల్లో 34 డిగ్రీల పైనే నమోదవుతున్నందున వైరస్ వ్యాప్తి చెందలేదని భావిస్తున్నారు. బర్డ్ ఫ్లూగా గుర్తించిన రెండు పారాల్లోని కోళ్లు, గుడ్లను పూడ్చి పెట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలిచ్చినట్టు ఏపీ పశు సంవర్ధక శాఖ ప్రకటించింది. పూడ్చి పెట్టే ఒక్కో కోడికి రూ.90 చొప్పున పరిహారం అందిస్తామని చెప్పారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా రెండు కోళ్ల ఫారాల చుట్టూ కిలోమీటరు పరిధిలో రెడ్ అలర్ట్ ప్రక టించారని అక్కడ మాత్రమే చికెన్ దుకాణాలు మూసివేయాలని మిగిలిన చోట్ల ఆంక్షలు లేవని స్పష్టత ఇచ్చారు. వైరస్ వ్యాపించిన 10 కిలోమీటర్ల పరిధి లోనూ నిఘా పెట్టి పర్యవేక్షిస్తున్నట్టు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు తెలిపారు. . రాష్ట్రంలోని మిగి లిన ప్రాంతాల్లో కోళ్లకు ఇబ్బంది లేదన్నారు. కోడి మాంసాన్ని అధిక ఉష్ణోగ్రతల వద్ద ఉడికిస్తున్నందున ఎలాంటి భయం లేకుండా తినొచ్చని చెబుతున్నారు.

## తిరుమలలో రెడీ అవుతున్న ఫైవ్ స్టార్ హోటల్

ప్రముఖ ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో త్వరలోనే స్టార్ హోటల్ కొలువు దీరనుంది. తిరుపతిలోని ఎస్వీ జూ పార్క్ సమీపంలో ఒబెరాయ్ గ్రూప్ సెవెన్ స్టార్ లగ్జరీ రిసార్ట్ నిర్మించనుంది. తిరుపతిలో ఒబెరాయ్ గ్రూప్ సెవెన్ స్టార్ హోటల్ నిర్మాణానికి మూడేళ్ల క్రితం అడుగులు పడ్డాయి. అయితే వివిధ కారణాలతో ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదు. అయితే ఎట్టకేలకు మూడేళ్ల తర్వాత ఒబెరాయ్ సెవెన్ స్టార్ హోటల్ నిర్మాణానికి అడ్డంకులు తొలిగిపోయాయి. త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కనుంది. తిరుపతిలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటుగా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో 2021లో అప్పటి వైసీపీ సర్కారు హయాంలో ఈ ప్రాజెక్టును ప్రకటించారు. ఆ నిర్ణయం ప్రకారం.. ఒబెరాయ్ గ్రూప్‌కు చెందిన మెస్సర్స్ ముంతాజ్ హోటల్స్ లిమిటెడ్.. తిరుపతిలో లగ్జరీ రిసార్ట్ నిర్మించనుంది. ఇది పూర్తి అయితే రాయలసీమలోనే తొలి సెవన్ స్టార్ హోటల్‌గా నిలవనుంది. మూడేళ్ల క్రితం ఈ ప్రాజెక్టును ప్రకటించినప్పటికీ అనేక కారణాలతో ఆగిపోయింది. అయితే ఏపీ ప్రభుత్వం చొరవతో తిరిగి పనులు మొదలయ్యాయి. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ అనుమతులు కూడా తాజాగా మంజూరయ్యాయి. ఏడాదిన్నర కాలంలో నిర్మాణాలు పూర్తిచేసేలా పనులు ప్రారంభించారు. ఒబెరాయ్ గ్రూప్ హోటల్ నిర్మాణానికి తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామంలో 20 ఎకరాలను వైసీపీ ప్రభుత్వం కేటాయించింది. ఈ స్థలాన్ని 66 ఏళ్ల లీజుకు కేటాయిస్తూ 2022లో జీవో జారీ అయ్యింది. 2023 జులైలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన కూడా చేశారు. అయితే రిసార్ట్ నిర్మాణ పనులు మాత్రం మొదలెట్టలేదు. మరోవైపు తిరుమల కొండ కింద ఇలాంటి రిసార్ట్ వద్దంటూ హిందూ సంఘాలు ఆందోళనలు కూడా చేపట్టాయి. అలాగే పేరుపైనా అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలోనే ఒబెరాయ్ సంస్థ ముంతాజ్ పేరుతో ఉన్న బోర్డు తొలగించి ట్రైడెంట్ గ్రూప్ అనే బోర్డు పెట్టింది. తాజాగా తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ నుంచి అనుమతులు కూడా రావటంతో.. ఒబెరాయ్ గ్రూప్ రిసార్ట్ నిర్మాణ పనులు మొదలెట్టింది. ఏడాదిన్నర కాలంలో నిర్మాణం పూర్తి చేసే లక్ష్యంతో పనులు జరుపుతున్నారు

## ఢిల్లీ కాంగ్రెస్ కు ఏమైంది...

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగిరింది. 12 ఏళ్లుగా ఢిల్లీని పాలించిన ఆప్.. ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. ఎటొచ్చి ఈ ఎన్నికలు మరోసారి కాంగ్రెస్‌కు తీవ్ర నిరాశను మిగిల్చాయి. ఢిల్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ ఆప్, బీజేపీ మధ్యే ఉంటుందని మొదటి నుంచి అంతా భావించారు. అయితే ఒకప్పుడు ఢిల్లీ ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన కాంగ్రెస్.. ఈసారి ఏమైనా ఊహించని ఫలితాలు సాధిస్తుందేమో అని ఆ పార్టీ నేతలు, శ్రేణులు ఆశపడ్డాయి. కానీ అలా ఆశించిన వారికి మరోసారి నిరాశ తప్పలేదు. పూర్వ వైభవాన్ని చాటుకునే పరిస్థితులు లేకున్నా, కనీస 10 స్థానాలనైనా గెలుచుకునేలా చివరి దశ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, మల్లికార్జున ఖర్గేలు విస్తృత ప్రచారం నిర్వహించారు. కానీ గతంతో పోల్చితే కొద్దిగా ఓట్ల శాతం పెరగడం మినహా ఆ పార్టీకి సంతృప్తినిచ్చిన అంశం ఇంకొకటి లేదనే చెప్పాలి. 1998 నుంచి 2013 వరకు వరుసగా 15 ఏళ్లపాటు ఢిల్లీని కాంగ్రెస్ పాలించింది. అందుకే ప్రస్తుత ఎన్నికల్లో కనీస ఖాతా తెరవాలని గట్టి పట్టుదలగా వ్యవహరించింది. 2008లో 48శాతం ఓట్లతో 43 సీట్లు సాధించుకున్న కాంగ్రెస్ పార్టీ 2013లో 24.70 శాతం సీట్లతో 7 సీట్లకు పరిమితమైంది. తర్వాత 2015 ఎన్నికల్లో 9.7 శాతం, 2020లో 4.3 శాతం ఓట్లు రాగా ఒక్క సీటును గెలవలేదు. అయితే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ఢిల్లీలో కాంగ్రెస్‌కు 18శాతం ఓట్లు వచ్చాయి. ఈసారి దాన్ని కాస్త పెంచుకున్నా 5 నుంచి 10 స్థానాలు గెలువచ్చని లెక్కలు వేసుకుంది. అయితే ఆప్‌తో పొత్తు లేకపోవడం, ప్రధాన పోటీ మొత్తంగా బీజేపీ, ఆప్‌ల మధ్యే కొనసాగుతుండటంతో కాంగ్రెస్‌ను పట్టించుకునే వారే కరువయ్యారు. ఢిల్లీని పట్టి పీడిస్తున్న యమునా నది కాలుష్య అంశాన్ని రాజకీయ అస్త్రంగా మలుచుకునేందుకు రాహుల్‌గాంధీ స్వయంగా యమునాలో బోటులో పర్యటించారు. అయితే అది పెద్దగా ప్రభావం చూపలేదని ఫలితాల సరళిని బట్టి అర్థమవుతోంది. ఢిల్లీని ప్రధాని మోదీ, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మొత్తంగా నాశనం చేశారని ఎన్నికల ప్రచారంలో ఆరోపించింది కాంగ్రెస్. లిక్కర్ మాఫియాలో ఆప్ పెద్దలు కూరుకుపోయిరని, శీష్ మహల్‌లో కేజ్రీవాల్ విలాసవంతమైన జీవితాన్ని గడిపారంటూ టార్గెట్ చేసింది.

# హైవోల్టేజ్‌కు ఏపీ పాలిటిక్స్

ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సెషన్ ప్రారంభం కానుంది. సభాసమరం స్టార్ట్ కాకముందే ఇంతలోపే ఏపీ పాలిటిక్స్ హైవోల్టేజ్‌కు చేరుకుంటున్నాయి. మాజీ సీఎం జగన్ చుట్టే వ్యవహారం తిరుగుతోంది. వైసీపీకి పదకొండు సీట్లే ఉన్నాయ్..ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని కూటమి సర్కార్ అంటోంది. తమకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వెళ్తామని వైసీపీ డిమాండ్ చేస్తోంది. ఈ పరిస్థితుల్లో ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మీడియా ముందుకు వచ్చి..పెద్ద బాంబే పేల్చారు. జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని చెప్తూనే..సభకు రాకపోతే వేటేనని కరాఖండిగా చెప్పేశారు. 60 రోజులు సభకు రాకపోతే ఆటోమేటిక్‌గా సభ్యత్వం రద్దు అవుతుందని..అది రూల్స్ బుక్‌లోనే ఉందని గుర్తు చేస్తున్నారు. దీంతో మరోసారి హీటెక్కాయి ఏపీ పాలిటిక్స్. గత ఏడాది జూన్ తర్వాత జరిగిన ఏపీ అసెంబ్లీలో అధికార పక్షమే ఉంది. విపక్ష వైసీపీ అయితే సభకు వెళ్లడం లేదు. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని కోరుతోంది. కానీ అది అయ్యే పని కాదని రూల్స్‌ను ప్రస్తావిస్తోంది కూటమి ప్రభుత్వం. ఈ నేపథ్యంలో ఏకంగా 15రోజుల పాటు జరగబోతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు వైసీపీ హాజరు అవుతుందా అన్నది ఆసక్తిని పెంచుతోంది. అసెంబ్లీకి రాకపోతే అనర్హత వేటు అని ఒక పక్కన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు స్పష్టం చేశారు. దాంతో వైసీపీ సభకు అటెండ్ కాక తప్పదా అన్న చర్చ జరుగుతోంది. అసెంబ్లీలో కూటమి పార్టీలకే 164 సీట్లు ఉన్నాయి. వైసీపీకి 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. దాంతో పాటు విపక్ష హోదా ఇవ్వరు కాబట్టి జగన్‌తో పాటు అంతా సాధారణ ఎమ్మెల్యేలుగానే ఉంటారు. సాధారణ ఎమ్మెల్యేగా ఉంటే తనకు ఇచ్చే సమయం కూడా తక్కువగా ఉంటుందని అంటున్నారు జగన్. విపక్ష నేతగా ఉంటే కచ్చితంగా మైక్ దక్కుతుందని భావిస్తున్నారు. అపోజిషన్ హోదా ఉంటే సీఎం కానీ మంత్రులు కానీ మాట్లాడిన తర్వాత కౌంటర్ చేయడానికి వీలు ఉంటుంది. కానీ ఈసారి జగన్ సభకు వస్తే ఒక సాధారణ సభ్యుడికి ఇచ్చినట్లే అతి తక్కువ సమయం దక్కనుంది. ప్రతిపక్ష హోదా లేకపోతే మాట్లాడేందుకు ఎక్కువ టైమ్ ఇవ్వరని..సభకు రాకుండా ఉంటే అనర్హత వేటు వెంటాడుతోంది. కూటమి ప్రభుత్వం పెద్ద వ్యూహంతోనే ఈ బడ్జెట్ సమావేశాలకు వెళ్తుందనే ప్రచారం జరుగుతోంది. ప్రతిపక్ష హోదా ఇవ్వలేదన్న సాకు చూపి వైసీపీ సభకు అటెండ్ కాకపోతే..11 మంది ఎమ్మెల్యేల మీద వేటు వేసే అంశాన్ని పరిశీలిస్తుందట. అందులో భాగంగానే స్పీకర్, డిప్యూటీ స్పీకర్ మీడియా ముందుకు వచ్చి మరీ చెప్పేశారని అంటున్నారు. ఒకవేళ చర్యలు తీసుకుంటే కూడా స్పీకర్ నిర్ణయాన్ని కోర్టులు కూడా తప్పు పట్టే అవకాశాలు ఉండవని లెక్కలు వేసుకుంటున్నారట. సిచ్యువేషన్ చూస్తుంటే బాల్ ఇప్పుడు వైసీపీ కోర్టులోనే ఉన్నట్లు కనిపిస్తోంది. వైసీపీ సభ్యులు సభకు అటెండ్ కాకపోతే ఏదో ఒక డెసిషన్ తీసుకోవాలని కూటమి సర్కార్ భావిస్తోందట. ఆ విషయం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ మాటల్లో స్పష్టంగా అర్థమవుతోంది. ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాలకు వెళ్లబోనని ఇప్పటికే చెప్పేశారు వైసీపీ అధినేత జగన్. ఈ నెల 12న పార్టీ ముఖ్య నేతలతో సమావేశం అవుతారని..ఆ మీటింగ్‌లో అసెంబ్లీకి హాజరు కావాలా వద్ద అన్న దానిపై ఫైనల్ డెసిషన్ తీసుకుంటారని అంటున్నారు. అయితే చాలామంది వైసీపీ నేతలు మాత్రం శాసనసభా సమావేశాలకు వెళ్లడమే బెటరనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారట. ఇచ్చిన టైమ్‌లోనే అధికార పక్షాన్ని ఇరకాటంలో పెట్టేలా సబ్జెక్ట్
ప్రిపేర్ చేసుకుని వెళ్లాలని సూచిస్తున్నారట. ఒకవేళ సభలో మాట్లాడే టైమ్ ఇవ్వకపోతే వాకౌట్ చేసి ప్రెస్‌మీట్ పెట్టే అవకాశం ఉండనే ఉందని గుర్తు చేస్తున్నారట. జగన్ అసెంబ్లీకి హాజరవుతారా లేదా అనే ఉత్కంఠ కంటిన్యూ అవుతోంది. అయితే 11మందిలో ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేలు అయిన కొందరు వైసీపీ సభ్యులు..తమ నియోజకవర్గ సమస్యలను చెప్పుకోవాలని ఆశ పడుతున్నారు. అధ్యక్షా అని సభలో తన గళం వినిపించాలని అనుకుంటున్నారట. దాంతో జగన్ మనసు మార్చుకుని అసెంబ్లీ హాజరవుతారా.? లేక ఏమైనా చేసుకోనీ అని ప్రతిపక్ష హోదా డిమాండ్‌కే కట్టుబడి ఉంటారా అన్నదే చర్చగా ఉంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.




# వాట్సాప్ తో ఇంద్రకీలాద్రి సేవలు

వాట్సాప్ ద్వారా ఇంద్రకీలాద్రి సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం పౌర సేవలు సులభముగా పొందడానికి '95523 00009 అనే వాట్సాప్ నెంబర్ ను ప్రవేశ పెట్టింది. ఇందులో భాగంగా దేవాదాయ శాఖ ఏపీలో రెండో ప్రధాన దేవాలయం అయిన విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దర్శనాలు, సేవలు బుక్ చేసుకోడానికి, విరాళము అందించడాన్ని సులభతరం చేసింది. ప్రతి ఒక్కరూ సులభంగా అర్థం చేసుకునేలా 9552300009 వాట్సాప్ నెంబర్ కు 'హై' అని వాట్సప్ లో మెసేజి చేయడం ద్వారా సేవలు అందుకోవచ్చునని ఆలయ ఈవో కె.రామచంద్ర మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతంవాట్సాప్ లో టికెట్ పొందే విధానంఅందుబాటులోకి 150 సేవలు మన మిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు ప్రారంభించింది. 150కిపైగా సేవలు ఇక్కడ నుంచి ప్రజలు పొందవచ్చని పేర్కొంది. బస్ టికెట్లు మొదలు కొని క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్, దేవాలయాల దర్శనాలు ఇలా 161 సేవలు లభిస్తాయి. కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇంటి వద్ద నుంచి ఒక్క క్లిక్‌తో చాలా సేవలు లభించనున్నాయి. .ఇక్కడ క్యాస్ట్ సర్టిఫికెట్ పొందాలనుకునే వాళ్లు రెండు విషయాలు తెలుసుకోవాలి. ఓ ఏడాదిలో ఒకసారైనా ఈ క్యాస్ట్ సర్టిఫికెట్ తీసుకున్న వాళ్లు మాత్రమే ఈ వాట్సాప్‌లో క్యాస్ట్ సర్టిఫికేట్ తీసుకోగలరు. అలా తీసుకోని వాళ్లు మాత్రం ఒకసారి నేరుగా వెళ్లి క్యాస్ట్ సర్టిఫికెట్ పొందాల్సి ఉంటుంది. ఆ తర్వాత మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు క్యాస్ట్ సర్టిఫికెట్ పొందగలుగుతారు. మీరు 9552300009 నెంబర్‌ను సేవ్ చేసి పెట్టుకోండి. ఆ తర్వాత వాట్సాప్‌లోకి వెళ్లి ఆ నెంబర్‌కు మెసేజ్ పంపించాల్సి ఉంటుంది. హాయ్ అని పంపించాలి. సర్వర్ బిజీని బట్టి మీకు రిప్లై వస్తుంది. సర్వర్ బిజీగా ఉంటే లేట్‌గా రిప్లై వస్తుంది. లేకుంటే త్వరగా రిప్లై వస్తుంది. రిప్లై వచ్చిన తర్వాత సేవలను అన్వేషించండి అని వస్తుంది. ఆ సేవలను అన్వేషించండి బటన్‌పై క్లిక్ చేస్తే మెయిన్ మెనూలోకి వెళ్తారు. అక్కడ మీరు ఏ కేటగిరిలో సేవలు కావాలనుకుంటున్నారో ఆ విభాగం పై క్లిక్ చేయాలి. మీకు కావాల్సింది క్యాస్ట్ సర్టిఫికేట్ కాబట్టి రెవెన్యూ విభాగంపై క్లిక్ చేయాలి. రెవెన్యూ విభాగంపై క్లిక్ చేస్తే అందులో లభించే సేవల జాబితా మీకు కనిపిస్తుంది. అందులో 13 రకాల సేవలు ఉంటాయి. ఆ సేవల విభాగంలో మీకు క్యాస్ట్ సర్టిఫికెట్ కోసం ప్రత్యేకంగా ఏం కాలమ్ కనిపించదు. కానీ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ జారీ అనే విభాగం ఉంటుంది. ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్ జారీ విభాగంపై క్లిక్ చేస్తే ఆధార్ కార్డు ఎంట్రీ చేసేందుకు కాలమ్ కనిపిస్తుంది. మీ ఆధార్ కార్డు ఎంట్రీ చేయాల్సి ఉంటుంది. మీరు ఎంట్రీ చేసిన ఆధార్ కార్డు మీదా కాదా అని చెక్ చేసేందుకు ఓటీపీ కూడా వస్తుంది. అలా వచ్చిన ఓటీపీ ఎంటర్ చేసి వెరిఫై క్లిక్ చేయాలి. ఒకసారి ఆధార్ వెరిఫికేషన్ పూర్తి అయిన తర్వాత మీ తండ్రి, భర్త పేరు, మతం, విద్యార్హతలు, వైవాహిక స్థితి, మెయిల్ ఐడి అడుగుతుంది. ఇక్కడ మెయిల్ ఐడీ అనేది ఆప్షనల్. ఉంటే ఇవ్వొచ్చు లేకుంటే లేదు. ఈ వివరాలు నిర్ధారించుకోమని అడుగుతుంది. ప్రభుత్వం వద్ద ఉన్న వివరాలతో మ్యాచ్ అయితే మీరు తర్వాత దశకు తీసుకెళు ‌ంది. ప్రభుత్వం వద్ద ఉన్న రికార్డులతో మీ వివరాలు మ్యాచ్ కాకుంటే మాత్రం అక్కడితో సేవలు ముగిసిపోతాయి. అంటే మీరు నేరుగా వెళ్లి సర్టిఫికెట్ తీసుకోవాలని సూచిస్తుంది. ఒకసారి వివరాలు పూర్తిగా ఇచ్చిన తర్వాత సమర్పించండి అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. అలా క్లిక్ చేసిన తర్వాత వాట్సాప్ ద్వారా వాళ్లకు మెసేజ్ వెళ్తుంది. కాసేపు ఆగిన తర్వాత అక్కడి నుంచి రిప్లై వస్తుంది. అందులో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్ అని ఉంటుంది. దాన్ని క్లిక్ చేస్తే మీ వివరాలతో ఓ పేజీ వస్తుంది. అందులో ప్రస్తుతం మీరు ఉన్న అడ్రెస్, పర్మినెంట్ అడ్రెస్ ఒకటై ఉంటే అక్కడ ఉండే ఓ ఆప్షన్‌ను క్లిక్ చేయాలి. లేదంటే ప్రజెంట్ అడ్రెస్ కింద క్లిక్ చేసి అడ్రెస్ రాయాల్సి ఉంటుంది. ఇన్ని వివరాలు ఇచ్చిన తర్వాత కొనసాగించండీ అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. వెంటనే మీకు ఓ నెంబర్ కేటాయిస్తున్నట్లు వస్తుంది. గతంలో మీకు సర్టిఫికెట్ వచ్చి ఉంటే దాన్ని మీరు ఎంటర్ చేయాల్సి ఉంటుంది. అలా ఎంటర్ చేసిన తర్వాత శాశ్వత చిరునామా లేకుంటే తాత్కాలిక చిరునామా అని అడుగుతుంది. అందులో ఏది కావాలంటే దాన్ని మీరు క్లిక్ చేస్తే మీ ఊరి పేరు ఇతర వివరాలు కనిపిస్తాయి. అక్కడ ముందుగా మీరు ఊరి పేరు సెలెక్ట్ చేసుకోవాలి. ఆ తర్వాత మీరు రెండోసారి ఎందుకు అప్లై చేస్తున్నారో చెప్పాల్సి ఉంటుంది. దీనికి రిలేటెడ్‌గా నాలుగు ఆప్షన్స్ ఉంటాయి. స్కూల్, కాలేజీలో అడ్మిషన్ కోసమా లేదా. ఉపాధి కోసమా, ఏవైనా స్కీమ్స్ కోసమా, రుణాల కోసమా, లేదా పేరు దిద్దుబాటు కోసమా అని చెప్పాల్సి ఉంటుంది. అలా క్లిక్ చేసిన తర్వాత ముందుకెళ్లండి అనే ఆప్షన్‌పై నొక్కితే అప్లికెంట్ పూర్తి వివరాలు వస్తాయి. అప్లై చేసిన వ్యక్తి ఎవరు, వయసు, తండ్రి పేరు, ఊరు, ఎప్పుడు అప్లై చేశారు. ఎప్పుడు అప్రూవ్ అయింది. ఇలా అన్ని వివరాలు వస్తాయి. ఆ తర్వాత చివరిగా ఉన్న రెండు ఆప్షన్స్‌పై క్లిక్ చేసి సమర్పించండి అని ఉంటుంది. దాన్ని క్లిక్ చేయాలి. వెంటనే రెవెన్యూ అధికారులకు మీ రిక్వెస్ట్ వెళ్తుంది. ఇంతలో మీకు గతంలో ఇచ్చిన క్యాస్ట్ సర్టిఫికేట్, ఆధార్ కార్డును స్కాన్ చేసి పీడీఎఫ్ రెడీ చేసుకోవాలి. ఇది 1 ఎంబీ లోపు సైజు ఉండాలి. ఆ వివరాలు పంపాలని మెసేజ్ వచ్చిన వెంటనే ఈ రెండూ ఒకే ఫైల్‌లో వాట్సాప్ ద్వారానే పంపించాల్సి ఉంటుంది. ఆ వివరాలు కరెక్ట్ అయితే 40 రూపాయలు చెల్లించాలని చూపిస్తుంది. క్యాస్ట్ సర్టిఫికెట్ మరోసారి జారీ చేస్తున్నందుకు ఈ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ డబ్బులను కూడా అక్కడే చెల్లించవచ్చు. చెల్లించు అనే ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి పేమెంట్ చేయాల్సి ఉంటుంది. పేమెంట్ విజయవంతమైనట్టు కూడా మెసేజ్ వస్తుంది. వచ్చిన వెంటనే సర్టిఫికెట్ వస్తుంది. దాన్ని డౌన్‌లోడ్ చేసుకొని వాడుకోవచ్చు. అందులో ఉండే క్యూఆర్ కోడ్ ద్వారా కూడా మీరు వాడుకోవచ్చు.

క్యాస్ట్ సర్టిఫికేట్‌తోపాటు రెసిడెన్స్, పుట్టిన తేదీ రిలేటెడ్ వివరాలు కూడా ఉంటాయి. అందుకే మూడు విషయాలు ఇంటిగ్రేట్ అయ్యి ఉంటాయి కాబట్టి దీన్ని ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ అంటారు. ఇదే క్యాస్ట్ సర్టిఫికేట్‌గా కూడా చెల్లుబాటు అవుతుంది.

# వీఐపీ వాహనాల కోసం 10 కోట్లా


ఏపీలో పర్యటించే విఐపిల కోసం ఈ వాహనాలను వినియోగించనున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. పర్యాటక ప్రాంతాలు, తిరుమల వంటి పుణ్యక్షేత్రాల సందర్శనతో పాటుగా వ్యాపార, రాజకీయ కారణాలతో పలువురు వీఐపీలు రాష్ట్రానికి వస్తుంటారు. అసలే ఖాళీ ఖజానా అంటున్నారు చంద్రబాబు. సంక్షేమ పథకాలు అమలు చేయడానికి అక్కడ డబ్బులు లేవని చెబుతున్నారు. కానీ ప్రముఖ భద్రత కోసం 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందుకుగాను 10 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలు కోసం ఏపీ హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. పది టయోటా ఫార్చునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్ వాహనాలుగా మార్చాలని ఆదేశాల్లో పేర్కొంది. ఈ వాహనాలు రాష్ట్రంలోని ముఖ్యులతో పాటుగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చి వీఐపీల కోసం ఉపయోగించనుంది. ఈ బుల్లెట్ ప్రూఫ్ వాహనాలకు కొనుగోలు కోసం ఏపీ సర్కార్ రూ. 9.20 కోట్లు ఖర్చు చేయనుంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పాత వాహనాలనే వినియోగిస్తూ వస్తోంది. ఇప్పుడు కొత్తగా వాహనాలను సమకూర్చుకోనుండడం విశేషం. ఏపీలో పర్యటించే విఐపిల కోసం ఈ వాహనాలను వినియోగించ నున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. పర్యాటక ప్రాంతాలు, తిరు మల వంటి పుణ్యక్షేత్రాల సందర్శనతో పాటుగా వ్యాపార, రాజకీయ కారణాలతో పలువురు వీఐపీలు రాష్ట్రానికి వస్తుంటా రు. అలాగే ఏపీ ప్రభుత్వం పెట్టుబడుల ఆకర్షణ మీద ఫోకస్ పెట్టిన తరుణంలో వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు తరచూ పర్యటిస్తుంటారు. అందుకే ఏపీలోని ప్రముఖులతో పాటు రాష్ట్రానికి వచ్చే ముఖ్యులకు రక్షణగా ఉంటాయనే ఉద్దేశంతో కొత్తగా బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను ఏపీ ప్రభుత్వం కొనుగోలు చేయనుంది. ఇప్పటికే ఉన్న వాహనాలకు అదనంగా ఇవి అందుబాటులోకి రానున్నాయి. కొత్త వాహనాలు కాబట్టి.. సరికొత్త హంగులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టుగా తెలుస్తోంది. అయితే గతంలో వైసీపీ సర్కార్ వాహనాలను ఇదే మాదిరిగా కొనుగోలు చేసింది ఆ సమయంలో టిడిపి చేసిన విమర్శలు అన్ని ఇన్ని కావు. రాష్ట్రంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అప్పట్లో ఆరోపణలు చేసింది టిడిపి. అయితే ఇప్పుడు సెక్యూరిటీ వాహనాలు ఉన్నా.. అదనంగా కొనుగోలు చేస్తుండడం విశేషం. అయితే 8 నెలల కిందట అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆర్భాటాలకు దూరంగా ఉండాలని భావించింది. ఇదే నిర్ణయాన్ని కూటమి పార్టీల ప్రజాప్రతినిధులకు వర్తింపజేసింది. కానీ ఇప్పుడు ఏకంగా ప్రముఖుల పేరుతో దాదాపు పది కోట్ల రూపాయలు కేవలం వాహనాలకే ఖర్చు చేస్తుండడం విశేషం. చాలావరకు ఆర్భాటాలకు దూరంగా ఉన్నట్లు కూటమి ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నారు. డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు వీరిద్దరికీ ప్రత్యేక ప్రోటోకాల్ ప్రకారం సెక్యూరిటీ కల్పిస్తున్నారు. మిగతా 23 మంది మంత్రులకు సైతం హై సెక్యూరిటీ ఉంది. అయితే ఇప్పుడు ప్రముఖుల పేరుతో ఈ కొత్తగా వాహనాలను సమకూర్చుకుంటున్నారు. అయితే ప్రభుత్వ అవసరాల కోసం అని చెబుతున్నారు. అయితే ఇవి రాష్ట్రానికి వచ్చే ప్రముఖుల కోసం అని చెప్పుకొస్తున్నారు. దీనిపై రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. అప్పట్లో వైసీపీ సర్కార్ వాహనాలను కొనుగోలు చేస్తే సోషల్ మీడియా వేదికగా ప్రత్యర్థులు ప్రచారం చేశారు. ఇప్పుడు కూడా అదే మాదిరిగా ప్రత్యర్థులు ప్రచార అస్త్రంగా మార్చుకునే అవకాశం కనిపిస్తోంది

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## సౌత్ ను కూడగడుతున్న రేవంత్...

దేశవ్యాప్తంగా రాజకీయ పరిస్థితుల్లో మార్పులు వస్తున్నాయి. అంతర్జాతీయంగా భారత పరపతి పెరుగుతున్నప్పటికీ.. స్వదేశంలోనే వివక్ష రాజ్యమేలుతోంది. 'సొమ్మొకడిది సోకకడిది' అన్నట్లు.. దక్షిణాది రాష్ట్రాల నుండి అధికంగా లాభాలు పొందుతున్న కేంద్ర ప్రభుత్వం.. కేటాయింపుల్లో మాత్రం ఈ రాష్ట్రాలకు మొండి చేయి చూపిస్తోంది. అంతేకాదు, దేశం అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఎంతో త్యాగం చేసిన దక్షిణ భారతదేశంలో ఇప్పుడు జనాభా క్షీణిస్తోంది. ఇది, రాజకీయ ప్రాతినిధ్యంలోనూ దక్షిణాదికి నష్టం తెచ్చేలా ఉంది. జనాభా ఆధారంగా పార్లమెంటరీ సీట్ల పునర్విభజన గురించి కూడా రేవంత్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబ నియంత్రణ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు ఇప్పుడు ప్రతికూల స్థితిలో ఉన్నాయి. అలాంటిది, జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టి దక్షిణాదిని శిక్షించడానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నది రేవంత్ వ్యాఖ్యల్లో తెలుస్తోంది.తెలంగాణ లాంటి ఆర్థికంగా బలంగా ఉన్న రాష్ట్రాలకు.. ముఖ్యంగా, దక్షిణాది రాష్ట్రాలకు.. బిజెపి పాలనలో లేని రాష్ట్రాలకు.. కేంద్ర బిజెపి ప్రభుత్వం మద్దతు ఇవ్వడం లేదని రేవంత్ రెడ్డి అడుగుతున్న పశ్న. తెలంగాణ వి1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను సాధించడం కారణంగా.. మొత్తం దేశానికి ప్రయోజనం చేకూరుతుందనే వాదన మధ్య.. ఈ ప్రయత్నంలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం సహకరించకపోవడం కుట్రలో భాగంగానే చూడాల్సి వస్తుంది. ఇలా, కేంద్ర విధానాలకు సంబంధించి దక్షిణాదిలో పెరుగుతున్న ఆందోళనలపై ఇటీవల కాలంలో దక్షిణాది రాష్ట్రాలు చర్చిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు, రేవంత్ వ్యాఖ్యల తర్వాత.. దక్షిణాది రాష్ట్రాల రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి.. వాటి మధ్య ఎక్కువ స్వయంప్రతిపత్తి, సహకారం ఉండాలనే పిలుపు వస్తోంది.నిజానికి, జనాభా ప్రకారం పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే.. దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయి. దీని వల్ల, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో గెలిచే సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి దక్షిణాది రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అవసరమే పార్టీలకు ఉండదు. అందుకే, జనాభా లెక్కల ప్రకారం కాకుండా.. ప్రతి రాష్ట్రానికీ 50% సీట్లు పెంచాలని సీఎం రేవంత్ డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్, డైరెక్ట్‌గా ప్రధాని మోడీతోనే డిస్కస్ చేసినట్లు తెలుస్తోంది. నిజానికి, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలని కేంద్రం ఆలోచిస్తున్నట్లు ఎప్పటి నుండో నివేదికలు వెలువడుతున్నాయి దక్షిణాది రాష్ట్రాల్లో నియోజవర్గాలు తగ్గుతాయనే ఆందోళన పెరిగింది. నియోజకవర్గాల పునర్విభజన కారణంగా, దక్షిణాదితో పోలిస్తే ఎక్కువ లోక్‌సభ స్థానాలు, ఎక్కువ జనాభా ఉన్న ఉత్తర భారత రాష్ట్రాలకు వెళతాయి. అది ఉత్తరాదికి రాజకీయ ప్రయోజనాన్ని ఇస్తుంది. ఇక, కొత్త జన గణన తర్వాత జరగాల్సిన డీలిమిటేషన్ ప్రక్రియ, లోక్‌సభ నియోజకవర్గాలు తక్కువగా ఉండటం వల్ల జాతీయ నిర్ణయాధికారంలో దక్షిణాది రాష్ట్రాల ప్రభావం తగ్గిపోతుందనే భయం బలంగా ఉంది. అందుకే, దక్షిణాది రాష్ట్రాల సీఎంలైన ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం స్టాలిన్ ఇటీవల కాలంలో పిల్లల్ని ఎక్కువగా కనాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఇద్దరు సీఎంలు చేసిన విజ్ఞప్తులకు కర్ణాటక, తెలంగాణ, కేరళల నుండి కూడా మద్దతు లభించింది.దక్షిణాది రాష్ట్రాలు ఇప్పటికే పార్లమెంటులో? కేంద్ర నిధుల పంపిణీలో జనాభా సంఖ్యల ఆధారంగా ఇచ్చే పక్షపాత ధోరణిని విమర్శిస్తున్నాయి. అందుకే, జనాభాను పెంచే లక్ష్యంతో దక్షిణాది రాష్ట్రాలు సమర్థవంతంగా పనిచేయడానికి చర్యలు కూడా తీసుకుంటున్నాయి. భారతదేశంలో వృద్ధాప్య జనాభా పెరగడం, సంతానోత్పత్తి రేటు తగ్గిపోవడాన్ని ఇటీవలి డేటా స్పష్టం చేస్తోంది. దీని ప్రకారం, 2050 నాటికి, ప్రతి ఐదుగురిలో ఒకరు 60 ఏళ్లు పైబడి ఉంటారని తెలుస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో అయితే ఇది మరింత ఎక్కువగా జరుగుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.సంవత్సరాలుగా, దక్షిణాది రాష్ట్రాలు వారి మొత్తం సంతానోత్పత్తి రేటు క్రమంగా తగ్గిపోతున్నట్లు గమనించాయి. ఇది సాధారణ స్థాయి కంటే మరింత దిగువకు పడిపోవడంతో ఆందోళనలు పెరుగుతున్నాయి. సంతానోత్పత్తి జాతీయ సగటు రేటు 2.0 కాగా, తెలంగాణలో అది 1.8 గా ఉంది. అదే ఆంధ్రప్రదేశ్‌లో అది 1.7గా ఉంది. ఇక, దక్షిణాది రాష్ట్రాల్లో సంతానోత్పత్తి రేటు 1.6 వద్ద జాతీయ సగటు 2 కంటే కొంచెం తక్కువగా ఉంది. సంతానోత్పత్తి రేటు 1.8 కంటే తక్కువగా ఉంటే సంబంధిత దేశ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల మీద ప్రభావం చూపుతుందని ముంబయ్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సైన్సెస్ కూడా చెబుతోంది.15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన స్థాయిలతో పోల్చితే గత కొన్నేళ్లుగా రాష్ట్రాలకు ఇచ్చిన డెవల్యూషన్ చాలా తక్కువగా ఉందని దక్షిణాది రాష్ట్రాలు ఎప్పుడూ ఫిర్యాదు చేస్తూనే ఉన్నాయి. అలాగే, తక్కువ జనాభా, ఆర్థికంగా బలమైన దక్షిణాది రాష్ట్రాలకు అధికార వికేంద్రీకరణలో కూడా వాటా తక్కువగా ఉంది. అయితే, ఈ కొలమానాల్లో బలహీనంగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలు కేంద్ర పన్నుల్లో ఎక్కువ వాటాను పొందుతాయి. నిజానికి, దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న19.6% జనాభా నుండి దేశానికి 30% కంటే ఎక్కువ ఉఆఖతో గణనీయమైన సహకారం అందిస్తున్నారు.దక్షిణాది రాష్ట్రాలు 11వ ఆర్థిక సంఘం కింద 21% వాటా కేటాయిస్తే.. అది, 15వ ఆర్థిక సంఘం కింద కేవలం 15.8%కి పన్ను పంపిణీలో తమ వాటాను తగ్గించాయి. ఇది, 2011 జనాభా లెక్కల ఆధారంగా జరగడం వల్ల దక్షిణాది రాష్ట్రాలు సెంట్రల్ పూల్‌లో తమ ఆదాయ వాటాను కోల్పోయాయి. కాబట్టి, లోక్‌సభ స్థానాల విభజనపై ఉన్న సందేహాలను కేంద్రం పరిష్కరించాలనే డిమాండ్లు వస్తున్నాయి దక్షిణ భారత రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాయి. జనన నియంత్రణ చర్యల నుండి మహిళలకు విద్య అందించడం వరకు, జనాభా స్థిరీకరణలో దక్షిణ భారత రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి. పని చేసే వయస్సున్న జనాభా తగ్గిపోవడం వల్ల? ఆర్థిక వ్యవస్థలో సహకరించే వారి సంఖ్య తగ్గిపోతుంది. పెన్షనర్లు, ఆరోగ్య భద్రత అవసరమయ్యే వృద్ధుల నిష్పత్తి పెరుగుతూ? యువత తగ్గిపోతే ఇది కుటుంబాలపై, ప్రభుత్వాలపై ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తుంది.ఉత్తర భారత రాష్ట్రాలు తమ జనాభాను నియంత్రించడానికి ఏమీ చేయట్లేదన్నది నివేదికలు చెబుతున్న మాట. కానీ, కుటుంబ నియంత్రణ చర్యలను అమలు చేసినందుకు దక్షిణాది రాష్ట్రాలకు ఇప్పుడు సమస్యలు వస్తున్నాయి. ఇక, మోడీ ప్రభుత్వం చెబుతున్నట్లు నియోజకవర్గాల పునర్విభజన జనాభా ప్రాతిపదికనే జరిగితే? దక్షిణాది రాష్ట్రాలు అటు ఆర్థికంగానూ.. ఇటు రాజకీయంగానూ.. తీవ్రమైన నష్టం ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే, కేరళ, తమిళనాడు, కర్నాటక, ఏపీ, తెలంగాణతో పాటు.. పుదుచ్చేరి ప్రజలు కూడా ఏకం కావాలనే పిలుపునిచ్చారు సీఎం రేవంత్.కేరళలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగం దేశవ్యాప్తంగా సంచలనాత్మక చర్చను లేవనెత్తింది. దక్షిణాది ఐక్యత ఎంత ముఖ్యమో వివరిస్తూ, రేవంత్ చేసిన వ్యాఖ్యలు, ఈ రాష్ట్రాలు కలిసికట్టుగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయి. దక్షిణాది ఏకం అయినప్పుడే హక్కులను మరింత సాధించగలవని గుర్తించే విధంగా నేతల్లో బలమైన ముద్ర వేస్తున్నాయి. ఎందుకంటే, ఆర్థిక నిధుల పంపిణీ విషయంలోనూ మోడీ ప్రభుత్వం దక్షిణాదికి విపరీతంగా అన్యాయం చేస్తోంది జనవరి నెలలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇవ్వాల్సిన వాటాలను పంపిణీ చేసింది. దీని ప్రకారం? దక్షిణాది రాష్ట్రాలను కేంద్రం దారుణంగా మోసం చేసింది. పబ్లిక్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అందించిన వివరాల ప్రకారం.. ఉత్తరాదిలో బిజెపి పాలిత రాష్ట్రాలైన ఉత్తర్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, బీహార్‌ల మొత్తం కంటే ఐదు తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిన మొత్తం సగం కంటే తక్కువగా ఉంది.ఉత్తరాదిలో ఉన్న ఈ మూడు రాష్ట్రాలకు కేటాయించింది రూ.62 వేల 24 కోట్లు కాగా.. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటకలకు కలపి రూ.27 వేల 336 కోట్లు మాత్రమే కేటాయించింది. అంటే, ఒక్క ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చిన దాని కంటే.. దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలకు ఇచ్చింది తక్కువగానే ఉంది. ఇక, కేంద్రానికి ఈ రాష్ట్రాల నుండి వంద రూపాయలు వెళ్తుంటే.. కేంద్రం తిరిగి ఈ రాష్ట్రాలకు ఎంత ఇస్తుందో చూస్తే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే.ఆంధ్రప్రదేశ్ సంగత చూసుకుంటే.. ఏపీ నుండి కేంద్రానికి రూ.100 వెళ్తుంటే.. వెనక్కి వస్తుంది కేవలం రూ.46 రూపాయలు మాత్రమే. ఇక, తెలంగాణ వంద రూపాయలిస్తే.. కేంద్రం రూ.49 వెనక్కిస్తోంది. ఇక, కర్నాటకకి రూ.13, తమిళనాడుకి రూ.29, కేరళకు రూ.63 రూపాయలు అందుతున్నాయి. అదే, బిజెపి పాలిత ఉత్తరాది రాష్ట్రాలను చూద్దాం. మధ్యప్రదేశ్ నుండి కేంద్రానికి రూ.100 వెళ్తుంటే? తిరిగి కేంద్రం మధ్యప్రదేశ్‌కి రూ.279 రూపాయలు వెనక్కి ఇస్తుంది.ఉత్తర్‌ప్రదేశ్‌కి అయితే వంద రూపాయలకి రూ.333 రూపాయలు వెనక్కిస్తుంది. ఇక, మోడీ ప్రభుత్వాన్ని నిలబెట్టిన జేడీయు పాలించే బీహార్‌కి అయితే ఏకంగా రూ.100 రూపాయలకి.. రూ.9 వందల ఇరవై రెండున్నర రూపాయలు వెనక్కి ఇస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఇలా ఎలా జరుగుతుందని ప్రశ్నించే వారు లేకపోవడం వల్లనే మోడీ ప్రభుత్వం ఇలా మోసం చేస్తుందని దక్షిణాది మేధావులు కూడా విమర్శిస్తున్నారు. దక్షిణాదిని అణగదొక్కడం కోసమే జనాభా ప్రాతిపదికన కేటాయింపులు చేస్తున్నామంటూ కల్లబొల్లి మాటలు చెబుతోంది కేంద్రం.మోడీ మూడో టర్మ్‌లోనే జమిలి ఎన్నికలను కంప్లీట్ ఛుయడానికి ఇప్పటికే రంగం సిద్ధమయ్యింది. ఇప్పటికే, దీనికి కేంద్ర కేబినేట్ ఆమోదం కూడా లభించింది. ఇది అమలైతే? అనుమానిస్తున్నట్లే దక్షిణాది రాష్ట్రాలు కష్టాలపాలవ్వడం ఖాయంగా కనిపిస్తుంది. ఇప్పుడు దీన్ని అడ్డుకోవడం కోసం విపక్ష పార్టీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో.. దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయం పైన కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సౌత్ స్టేట్స్‌ను ఒక తాటిపైకి తీసుకురాడానికి ఆయా రాష్ట్రాల ఎంపీలతో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేస్తున్నారు.ఈ టీమ్‌తో కేంద్రంలోని మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే కార్యచరణను సిద్ధం చేస్తుంది. ప్రస్తుతం, దక్షిణాదిలోని కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా.. కేరళ, తమిళనాడులో అధికార పార్టీలు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్నారు. ఇక, ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని నడుపుతోంది. ఈ నేపథ్యంలో.. సాధ్యమైనంత వరకూ ఒక్కో రాష్ట్రం నుండి ఒకరు లేదా ఇద్దరు ఎంపీలను ఎంపిక చేసి, వారిని ఈ ప్రత్యేక కమిటీలో చేర్చుకునే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఇక, దక్షిణాది అంతా ఐక్యంగా కేంద్రంపై పోరాడితే తప్ప ఈ ఐదు రాష్ట్రాలు సుభిక్షంగా మనగలుగుతాయి. లేదంటే, కష్టాలు, కడగండ్లు తప్పని పరిస్థితి వస్తుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# చర్మంపై మచ్చలా.. జాగ్రత్త! తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే ఎన్నో సమస్యలు, కేన్సర్ కూ కారణమవొచ్చు




మారుతున్న జీవన శైలి, వాతావరణ కాలుష్యం, ఇతర కారణాల వల్ల ఇటీవలి కాలంలో చర్మ సమస్యలు విజృంభిస్తున్నాయి. రకరకాల సమస్యలు, వ్యాధుల నుంచి ఏకంగా చర్మ కేన్సర్ వరకూ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మన శరీరంలోని వ్యర్థాలను తొలగించడానికి, శరీర ఉష్ణోగ్రత సమంగా ఉండటానికి, శరీరాన్ని బయటి సమస్యల నుంచి రక్షించడానికి తోడ్పడేది చర్మమే. మరి అలాంటి చర్మం పనితీరు, దానికి వచ్చే సమస్యలు, వ్యాధులు, రక్షించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను తెలుసుకుందాం..

### శరీరానికి రక్షణ ఇచ్చేది చర్మమే

వాస్తవానికి చర్మం మన శరీరాన్ని పూర్తిగా కప్పి ఉండి నిరంతరం రక్షిస్తుండే రక్షణ కవచం. అలాంటి మన శరీరంలో అతి పెద్ద అవయవం కూడా చర్మమే. ఇది జుట్టు, గోళ్లు, గ్రంథులు, నరాలగ్రహకాలతో కూడిన సమీకృత వ్యవస్థ. ఒక యుక్త వయసు వ్యక్తి శరీరం మీద ఉండే మొత్తం చర్మం బరువు 2.7 కిలోలు. ఇది సుమారు 1.7 చదరపు మీటర్ల మేర విస్తరించి ఉంటుందని యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వియా హెల్త్ సిస్టం శాస్త్రవేత్తలు నిర్ధారించారు. చర్మంపై పొరలో ఉండే కణజాలం ఎప్పటికప్పుడు కొత్తగా మారుతుంటుంది. దాదాపు 27 రోజుల కోసారి చర్మం పైపొర కొత్త కణజాలం ఏర్పడుతుందని అమెరికాలోని క్లీవ్ క్లినిక్ వైద్య నిపుణులు వెల్లడించారు.

### చర్మం పనేంటి?.. ఎలా పనిచేస్తుంది?

శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే చర్మం.. శరీరంలోకి నీటిని చొచ్చుకు పోనివ్వకుండా వాటర్ ప్రూఫ్ గా పనిచేస్తుంది. అలాగే ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతుంది. చర్మంలో కెరాటిన్, ఫైబ్రౌస్ ప్రొటిన్, లిపిడ్స్, ఇతర ఖనిజాలు, రసాయనాలు చర్మంపై ఉండటం వల్ల ఇది వాటర్ ప్రూఫ్ లా పనిచేస్తుందని అమెరికాకు చెందిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ తెలిపింది.శరీరంలోని వ్యర్థాలను, అదనంగా ఉండే లవణాలను చర్మం విసర్జిస్తుంది. రక్తం చర్మం ద్వారా ప్రవహించినప్పుడు చర్మంలోని గ్రంధులు రక్తాన్ని శుభ్రపరుస్తాయి. శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించడంలో చర్మానిదే కీలకపాత్ర. శరీరం ఉష్ణోగ్రత పెరిగినప్పుడు చెమటను ఎక్కువగా స్రవించడం ద్వారా చల్లబడేలా చేస్తుంది. శరీరంలో నీటి స్తాయిలు తగ్గినప్పుడు చెమటను నియంత్రించడం ద్వారా డీహైడ్రేషన్‌కు గురికాకుండా అరికడుతుంది. నొప్పి, ఒత్తిడి తదితరాలను గుర్తించే గ్రహకాలను చర్మం కలిగి ఉంటుంది. వాటి ఆధారంగానే మనం స్పర్శ అనుభూతిని పొందుతాం. అమెరికన్ అకాడమీ ఆఫ్ డెర్మటాలజీ (ఏడీడీ) ప్రకారం.. శరీరాన్ని బాక్టీరియా, వైరస్, సూక్ష్మజీవుల నుంచి చర్మం కాపాడుతుంది. దాదాపు అన్ని రకాల బ్యాక్టీరియా, వైరస్, ఇతర సూక్ష్మజీవులు వంటివేవీ కూడా ఆరోగ్యకరమైన చర్మం ద్వారా శరీరంలోకి చొరబడలేవు. శరీరానికి గాయమై చర్మం కోతకు గురైనప్పుడు ఆ గాయం ద్వారా మాత్రమే సూక్ష్మజీవులు శరీరంలోకి ప్రవేశించగలవు. శరీరంలోని నీటిని, కొవ్వును, విటమిన్ డిని చర్మం నిల్వ చేసుకుంటుంది.

### చర్మంలోని మెలనిన్, కెరోటిన్ లే రంగుకు కారణం..

మెలానిన్, కెరోటిన్, హిమోగ్లోబిన్ ల కారణంగా చర్మానికి, వెంట్రుకలకు రంగు వస్తుంది. చర్మంలోని పైపొరలో మెలనిన్ ఉంటుంది. ఇది ఎంత ఎక్కువగా ఉత్పత్తి అయితే.. చర్మం రంగు అంత నల్లగా ఉంటుంది. తక్కువగా ఉత్పత్తి అయితే చర్మం తెల్లగా ఉంటుంది. కొందరి చర్మంలో మెలనిన్, కెరోటిన్ లు పూర్తిగా ఉత్పత్తి కావు అందువల్ల వారి చర్మం, వెంట్రుకలు పూర్తి తెల్లగా ఉంటాయి. ఇలాంటి పరిస్థితినే ఆల్బినిజం అంటారు. దీనికితో బాధపడుతున్న వ్యక్తులను ఆల్బిడోలుగా పిలుస్తుంటారు.

### చర్మం మూడు పొరలను కలిగి ఉంటుంది..

### 1. బాహ్య చర్మం (ఎపిడెర్మిస్)2. మధ్య చర్మం (డెర్మిస్)3. అంత: చర్మం (హైపో డెర్మిస్)

### ఎపిడెర్మిస్.. (పైపొర)

ఎపిడెర్మిస్ అనేది చర్మంలో అన్నింటికన్నా పైన ఉండే పొర. మిల్లీమీటర్లో పదోవంతు మందంగా ఉండే ఈ పొరలో రక్తనాళాలు, గ్రంథులు వంటివేవీ ఉండవు. 40 నుంచి 50 వరసల్లో కెరాటినోసైట్లు అనే కణాలతో నిర్మితమై ఉంటుంది. ఈ కెరాటినోసైట్లు కేరాటిన్ ప్రొటీన్ ను ఉత్పత్తి చేస్తాయి. ఇది ఒక పీచులా ఉండే వాటర్ ప్రూఫ్ ప్రోటీన్. గోళ్లు, వెంట్రుకల్లోనూ ఈ ప్రొటీన్ ఉంటుంది. ఇక ఎపిడెర్మిస్ లో మెలానోసైట్ కణాలు కూడా ఉంటాయి. ఇవి మెలనిన్ అనే ప్రొటీన్ ను ఉత్పత్తి చేస్తాయి. మన చర్మానికి రంగు వచ్చేది ఈ మెలనిన్ తోనే. చర్మంలో మెలనిన్ ఎక్కువగా ఉంటే చర్మం నల్లగా ఉంటుంది. మెలనిన్ తక్కువగా ఉంటే.. తెల్లగా ఉంటుంది.

### డెర్మిస్.. (మధ్య చర్మం)

చర్మంలో ఎపిడెర్మిస్ పొర కింద ఉండే పొరను డెర్మిస్ అంటే మధ్య చర్మంగా పిలుస్తారు. ఇందులో మళ్లీ రెండు ఉప పొరలు ఉంటాయి. వీటిల్లో ఒకటి వదులు కణజాలంతో, మరొకటి బిగుతుగా ఉండే కణజాలంతో ఉంటుంది. ఈ రెండు పొరలకు కూడా సాగే లక్షణం ఉంటుంది. మన చర్మానికి రక్తం సరఫరా అయ్యే నాళాలు, స్పర్శను గ్రహించే నాడుల చివర్లు ఈ పొరల్లోనే ఉంటాయి. చెమటను గ్రహించే గ్రంధులు, ఆయిల్ గ్రంధులు, వెంట్రుకల కుదుళ్లు వంటివన్నీ ఈ పొరల్లోనే ఉంటాయి.

### హైపో డెర్మిస్.. (చర్మం కింది పొర)

చర్మంలో అన్నింటికన్నా కింద ఉండే పొరను హైపో డెర్మిస్ అంటాం. మన చర్మానికి బలాన్ని, ఆధారాన్ని ఇచ్చేది ఇదే. ఒక రకంగా చెప్పాలంటే ఇది కొవ్వు పొర. ఈ పొరలో చర్మానికి రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన రక్త నాళాలు, శోషరస నాళాలు, ఉంటాయి. బయట చల్లగా ఉన్నప్పుడు శరీరంలో లోపలి వేడి బయటికి వెళ్లకుండా.. బయట వేడిగా ఉన్నప్పుడు ఆ వేడి శరీరంలోపలికి ప్రసరించకుండా.. ఈ కొవ్వు పొర ఒక ఇన్సులేషన్ గా పనిచేస్తుంది. అంతేకాదు.. మన చర్మం ముడుతలు పడకుండా నున్నగా ఉండడానికి కారణం కూడా ఈ హైపో డెర్మిస్ పొరే. మన వయసు పెరిగిన కొద్దీ చర్మం కింద కొవ్వు నిల్వ ఉండకుండా తగ్గిపోయి చర్మం ముడుతలు పడుతుంటుంది.

### జాగ్రత్త పడకుంటే ఎన్నో వ్యాధులు..

ఇటీవలి కాలంలో చర్మ సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. చాలా మంది మొటిమలు, మచ్చలు, పులిపీర్లు, చర్మం నల్లబడడం, కమిలిపోవడం, పొడిబారి పొలుసులుగా రాలిపోవడం, చర్మంపై తీవ్రంగా పగుళ్లు వంటి సాధారణ సమస్యలకు తోడు సొరియాసిస్, బొల్లి, టినియా వర్సికలర్, చర్మ కేన్సర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. మారుతున్న జీవన శైలి, కాలుష్యం, జన్యుపరమైన సమస్యలు, బ్యాక్టీరియా, ఫంగస్ వంటి సూక్ష్మ జీవులు, అతినీలలోహిత కిరణాలు, రేడియేషన్ కు గురికావడం వంటివి చర్మ సమస్యలు, వ్యాధులకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా యువత అయితే మొటిమలు, మచ్చలు వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటి సమస్యల నుంచి సులువుగా బయటపడొచ్చు.

### పులిపీర్లు (వాట్స్)

సాధారణంగా చాలా మందికి పులిపీర్లు ఉంటాయి. వైరల్ ఇన్ ఫెక్షన్లు, పలు ఇతర కారణాల వల్ల పులిపీర్లు వస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇవి ఎక్కువగా చేతులు, కాళ్ల మీద చిన్న మొటిమలాగా ఏర్పడతాయి. తరువాత కొంత పెద్దగా మారుతాయి. ఇందులోనూ పాపిలోమా వైరల్ ఇన్ ఫెక్షన్ తో వచ్చే ఈ పులిపీర్లు పెరిగే కొద్ది రక్త నాళాలపై ప్రభావం చూపుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

లేజర్ చికిత్స, ఇతర వైద్య విధానాల ద్వారా పులిపీర్లను పూర్తిగా తొలగించుకోవచ్చు.

### గజ్జి..

దీన్ని డెర్మటైటిస్ అని కూడా అంటారు. ఇది వేళ్ల మధ్య, కాళు ,, చేతుల మూలల్లో ఎక్కువగా వస్తుంటుంది. ఇది వైరస్ వల్ల వస్తుంది. ఒకరినుంచి మరొకరికి వ్యాప్తి చెందే అంటువ్యాధి. వైద్యుల సలహా మేరకు తగిన మందులు వాడితే త్వరగా తగ్గిపోతుంది.

### మొటిమలు

ఇది సాధారణంగా అందరిలో కనిపించే సమస్య. యుక్త వయసు అమ్మాయిలు, అబ్బాయిల్లో మొటిమలు ఎక్కువగా వస్తుంటాయి. హార్మోన్ల అసమతుల్యత వల్ల ఇవి వస్తుంటాయి. ముఖంపై, ఛాతీ మీద, వీపు మీద మొటిమలు వచ్చే అవకాశాలు ఎక్కువ.

విటమిన్ ఏ ప్రొడక్టులు, సాలిసైలిక్ యాసిడ్, బెంజైల్ పెరాక్సైడ్, యాంటీ బయాటిక్స్ వినియోగిస్తే మొటిమలు తగ్గిపోతాయి. అయితే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుని.. తగిన చికిత్స తీసుకోవడం బెటర్.

### బొల్లి

ఇటీవలి కాలంలో పెరిగిపోతున్న చర్మ వ్యాధుల్లో బొల్లి ఒకటి. ఈ వ్యాధి సోకితే చర్మానికి రంగునిచ్చే మెలనిన్ ఉత్పత్తి నిలిచిపోతుంది. దానివల్ల చర్మం రంగు మారిపోతుంది. వ్యాధి సోకిన చోట చర్మం పూర్తి తెల్లగా.. మిగతా చోట్ల సాధారణ రంగులో ఉంటుంది. ఈ వ్యాధి రోగ నిరోధక వ్యవస్థ మీద ప్రభావం చూపుతుంది. చర్మ కణాలు పనిచేయకుండా చేయడంతోపాటు వాటి మరణానికి కారణం అవుతుంది. లైట్ ట్రీట్ మెంట్ (కాంతి చికిత్స) ద్వారా బొల్లి సమస్యను నివారించవచ్చని వైద్యులు చెబుతున్నారు.

అయితే ఈ వ్యాధి ముదిరి చర్మం రంగు మారిన తర్వాత తిరిగి చర్మాన్ని సాధారణ స్థితికి తీసుకువచ్చే అవకాశం మాత్రం లేదు.

### సొరియాసిస్..

ఇది కూడా ఒక రకమైన చర్మ వ్యాధి. మోకాళ్లు, మోచేతులు వంటి చోట్ల ఎక్కువగా వస్తుంటుంది. వ్యాధి సోకిన ప్రాంతాల్లో చర్మం ఎర్రగా మారడం, మంట పుట్టడం వంటి లక్షణాలు ఉంటాయి. దాదాపు మూడు శాతం మంది ప్రజలు సొరియాసిస్ వ్యాధితో బాధపడుతున్నట్టు అంచనా.

సరైన మందులు, లైట్ ట్రీట్ మెంట్ ద్వారా ఈ వ్యాధిని నయం చేయవచ్చు.

### మచ్చలు..

మచ్చలు ప్రతి ఒక్కరి శరీరంపై ఉంటాయి. పరిమాణంలో ఛ్షేడాలు, ఎరుపు, నలుపు, గోధుమ రంగులలో ఉంటాయి. చాలా వరకు మచ్చలు ఆవ గింజంతా పరిమాణం నుంచి నాలుగైదు సెంటీమీటర్లంత పెద్దగా కూడా ఉంటాయి. కొంత మందిలో పుట్టుకతోనే మచ్చలు పెద్దగా ఉంటాయి. అయితే చిన్న పరిమాణంలో ఉన్న మచ్చలు క్రమేపీ పెద్దగా మారుతుండటం, అవి రంగు మారుతుంతడడం, నొప్పిగా ఉండడం వంటి లక్షణాలు ఉంటే మాత్రం ఏదైనా సమస్య తలెత్తుతున్నట్టు భావించాలి. వెంటనే వైద్యులను సంప్రదించి తగిన వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

### పంజా విసురుతున్న చర్మ కేన్సర్లు..

ఇటీవలి కాలంలో చర్మ కేన్సర్లతో బాధపడుతున్నవారి సంఖ్య బాగా పెరిగిపోతోంది. ముఖ్యంగా వాతావరణ కాలుష్యం, అతినీలలోహిత కిరణాల ప్రభావానికి గురికావడం, సరైన పరిశుభ్రత పాటించకపోవడం, రేడియేషన్ వంటి కారణాల వల్ల చర్మ కేన్సర్లు పెరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి పది మందిలో ఒకరు తమ జీవిత కాలంలో సాధారణ చర్మ కేన్సర్ వ్యాధి బారిన పడుతున్నట్టు అంచనా. ముఖ్యంగా తెల్లని చర్మం ఉన్న వారు సూర్యరశ్మి ప్రభావానికి ఎక్కువగా లోనవుతారని.. తద్వారా కేన్సర్ ప్రమాదం పెరుగుతుందని అమెరికన్ అకాడమీ ఆఫ్ డెర్మటాలజీ (ఏఏడీ) వెల్లడించింది. అమెరికాలో అయితే ప్రతి ఐదుగురిలో ఒకరు సాధారణ చర్మ కేన్సర్ బారిన పడుతున్నారని తెలిపింది. చర్మ కేన్సర్లను ప్రారంభ దశలోనే గుర్తించినట్లైతే దాదాపు 98 శాతం వరకు శస్త్రచికిత్స అవసరం లేకుండానే నయం చేయొచ్చని స్పష్టం చేసింది. కుటుంబంలో ఎవరికైన కేన్సర్ ఉంటే తరువాతి తరాలకు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ఇది మెలానోమా కేన్సర్ విషయంలో ఎక్కువగా జరుగుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అలాంటి కేన్సర్లను నియంత్రించలేమని, అది జన్యువుల్లోనే ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. ఎండ నుంచి వచ్చే అతినిలలోహిత కిరణాల వల్ల ఎక్కువగా కేన్సర్ వచ్చే అవకాశం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తన నివేదికలో వెల్లడించింది.

చర్మం తెల్లని రంగులో ఉండడం (మెలనిన్ తక్కువగా ఉండడం), ఎత్తైన ప్రదేశాల్లో ఉండే వాతావరణం వల్ల అక్కడ నివసించే వారికి స్కిన్ కేన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ. ఇక అసాధారణ మచ్చలు, రేడియేషన్, రోగ నిరోధక శక్తి తక్కకువగా ఉండటం, హెచ్ఐవీ లేదా ఎయిడ్స్ తో బాధపడుతుండటం, అవయవ మార్పిడి జరిగిన వ్యక్తుల్లో కేన్సర్ కు అవకాశాలు ఎక్కువ. అలాగే డ్రగ్స్ తీసుకునేవారిలో కూడా కేన్సర్ రావొచ్చు.

### 1. అక్టీనిక్ కెరాటోసిస్ (ఏకే)

ఇది మొదటి దశ కేన్సర్. చర్మంపై చిన్న చిన్న మొటిమలుగా ఏర్పడి పుండుగా మారుతుంది.

ఇది ఎక్కువగా మెడ, చేతులు, మోచేతులు, తలపై భాగంలో వస్తుంది. ముఖ్యంగా తెల్లని చర్మం ఉన్నవారిలోనే ఈ తరహా కేన్సర్ ఎక్కువగా వస్తుంది.

ఒక రకంగా చెప్పాలంటే ఇది స్క్వామో సెల్ కార్సినోమా కేన్సర్ కు ప్రారంభ రూపం.

తగిన జాగ్రత్తలు తీసుకుని దీనిని మొదట్లోనే గుర్తించి చికిత్స చేయించుకుంటే ఈ తరహా కేన్సర్ నుంచి సులువుగా బయటపడొచ్చు.

### 2. బేసల్ సెల్ కార్సినోమా (బీసీసీ)

ఇది అత్యంత సాధారణ తరహా చర్మ కేన్సర్. దీని బారిన పడినప్పుడు చర్మంపై ముత్యమంత గడ్డలు కనిపిస్తాయి.

ఇది ఇతర శరీర భాగాలకు అంత త్వరగా వ్యాపించే అవకాశం ఉంటుంది. సకాలంలో చికిత్స తీసుకోకపోతే చర్మ కణాలను నాశనం చేయడంతోపాటు ఎముకలకు క్షూడా వ్యాపించే ప్రమాదం ఉంటుంది.

ఒక్క అమెరికాలోనే ఏటా 2 లక్షల మందికిపైగా ఈ తరహా కేన్సర్ వ్యాధి బారిన పడుతున్నట్టు యూనివర్సిటీ ఆఫ్ మిన్నేసోటా మెడికల్ స్కూల్ లో చర్మవ్యాధి నిపుణుడు ప్రొఫెసర్ చార్లెస్ తెలిపారు.

### 3. స్క్వామోస్ సెల్ కార్సొనోమా (ఎస్ సీసీ)

దీన్నే పొలుసుల కేన్సర్ అని అంటారు. శరీరంపై ఎక్కడ పడితే అక్కడ ఈ తరహా కేన్సర్ వస్తుంది. చిన్న మొటిమ రూపంలో మొదలై శరీరం లోపలి వరకు వ్యాపిస్తుంది.

చికిత్స తీసుకున్నప్పుడు తగ్గినట్టు కనిపించినా.. మళ్లీ మళ్లీ వచ్చే తరహా కేన్సర్ ఇది.

సరైన సమయంలో చికిత్స తీసుకుంటే ఈ కేన్సర్ నుంచి తప్పించుకోవచ్చు.

దీని ద్వారా 10 శాతం మాత్రమే మరణాలు ఉంటాయని అమెరికన్ అకాడమీ ఆఫ్ డెర్మటాలజీ (ఏడీడీ) పేర్కొంది.

### 4. మెలానోమా కేన్సర్

అత్యంత ప్రమాదకరమైన తరహా కేన్సర్ మెలనోమా.

చర్మ కేన్సర్లకు సంబంధించి అధికంగా మరణాలు ఈ తరహా కేన్సర్ ద్వారానే సంభవిస్తున్నాయి. మొత్తంగా స్కిన్ కేన్సర్లతో బాధపడుతున్నవారిలో 35 శాతం మందికిపైగా ఈ మెలనోమా కేన్సర్ తో బాధితులే.

ఈ కేన్సర్ ఎక్కువగా 25 నుంచి 39 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారికి వస్తుంది.

మన శరీరంపై ఉన్న మచ్చలలో మెలనోమా అభివృద్ధి చెందుతుంది. చిన్న మచ్చగా మొదలై ఒక్కసారిగా నల్లటి కేన్సర్ కణతిగా రూపాంతరం చెందుతుంది.

సుదీర్ఘ కాలంపాటు నేరుగా ఎండలో లేదా సూర్యుడి వెలుతురును పోలిన కాంతి సమక్షంలో ఉండడం వల్ల చర్మం అతినీలలోహిత కిరణాల ప్రభావానికి గురై మెలనోమా కేన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

అలాగే కుటుంబంలో ఎవరికైనా ఈ రకమైన కేన్సర్ ఉంటే తరువాతి తరాలకు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువ.

ప్రపంచ స్కిన్ కేన్సర్ ఫౌండేషన్ ప్రకారం 2014లో ప్రపంచవ్యాప్తంగా 76,100 మందిలో మెలనోమా కేన్సర్ బారిన పడ్డారని.. వారిలో 9,710 మంది మరణించారని వెల్లడించింది.

# 'అఖండ-2'లో యాక్షన్ సంచలనం 'డెడ్ లీ దత్'!





గాడ్ ఆఫ్ మాసెస్ బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య 'అంఖడ-2' పాన్ ఇండియాలో తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. సీక్వెల్ లోబాలయ్య శివ తాండవం ఊహకి కూడా అందని విధంగా బోయపాటి డిజైన్ చేసారు. బాలయ్య మాస్ ఇమేజ్...అఖండతో పాన్ ఇండియాలో క్రియేట్ అయిన బజ్ నేపథ్యంలో పార్ట్ 2 మరింత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఓ విలన్ గా ఆదిపినిశెట్టిని ఫైనల్ చేసారు.

బాలయ్య- ఆది మధ్య ఓ భారీ యాక్షన్ సన్నివేశాన్ని కూడా చిత్రీకరిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. సినిమాకే ఈ ఫైట్ సన్నివేశం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అంచనాలున్నాయి. దీంతో ఆది నే మెయిన్ విలన్ గా అంతా భావిస్తున్నారు. అయితే బోయపాటి అంతకు మంచి ప్లాన్ చేస్తన్నాడని గెస్ చేయలేకపోతున్నారు. తాజాగా ఈ ప్రాజెక్ట్ లోకి బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ని తీసుకొస్తున్నట్లు వినిపిస్తుంది. ఇందులో అసలైన ప్రతి నాయకుడి బాధ్యతలు దత్ కి అప్పగిస్తున్నట్లు సమాచారం.ప్రస్తుతం సంజయ్ దత్ తో బోయపాటి సంప్రదింపులు జరుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దత్ ఎంట్రీ కనుక ఖాయమైతే? విలన్ పాత్ర మామూలుగా ఉండదు. సాధారణ నటీనటుల్నే బోయపాటి యాక్షన్ సన్నివేశాల్లో ఓ రేంజ్లో లాంచ్ చేస్తుంటారు. ఇది బోయపాటికి మాత్రమే చెల్లింది. అలాంటింది సంజయ్ దత్ లాంటి యెగ్రసివ్ నటుడితో ఇంకే రేంజ్లో అద్భుతాలు సృష్టిస్తాడో చెప్పాల్సిన పనిలేదు. బాలయ్య-సంజయ్ దత్ మధ్య వార్ పీక్స్ లోనే ఉంటుంది.సంజయ్ దత్ ఇప్పటి వరకూ రెండు తెలుగు సినిమాలే చేసారు. 1998లో నాగార్జున హీరోగా నటించిన 'చంద్రలేఖ'లో నటించారు. ఆ తర్వాత మళ్లీ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన బాలీవుడ్ రీమేక్ 'జంజీర్' లో నటించారు. తెలుగులో 'తుఫాన్' గా రిలీజ్ అయింది. ఆ తర్వాత మళ్లీ దత్ తెలుగు సినిమా చేయలేదు. పాన్ ఇండియా చిత్రం 'కేజీఎఫ్ 2' లో విలన్ గా నటించారు. అదే దత్ చివరి సౌత్ చిత్రం. మళ్లీ 'అఖండ2' లో విలన్ అంటూ ప్రచారం తో సంజయ్ దత్ పేరు నెట్టింట మారు మ్రోగిపోతుంది.



## అనుపమ పరమేశ్వరన్ లుక్స్ మిమ్మల్ని స్క్రీన్‌కి అతుక్కుపోయేలా చేస్తాయి



## ఫ్యాషన్ టైంలెస్ మరియు ట్రెండీగా ఉంటుందని నేహా శెట్టి రుజువు

## సూర్య తెలుగు ప్రేమ.. ఈసారి గట్టిగా ఫిక్స్ అయ్యాడా..?



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కంగువ రిజల్ట్ తర్వాత ఒక క్లారిటీకి వచ్చినట్టు ఉన్నాడు. కథ బాగున్నా కూడా దాన్ని చెప్పింది చెప్పినట్టు తీయగలిగే డైరెక్టర్ ఉన్నప్పుడే రిస్క్ చేయాలని ఫిక్స్ అయ్యాడు. ఐతే తన నెక్స్ట్ సినిమా కార్తీక్ సుబ్బరాజుతో తీస్తున్నాడు సూర్య. రెట్రో అంటూ మరోసారి వింటేజ్ సూర్యని చూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఐతే సూర్య సినిమాలు అంటే తెలుగు ఆడియన్స్ కూడా ఆసక్తిగా ఉంటారు. గజిని సినిమా నుంచి సూర్య ఎలాంటి ప్రాజెక్ట్ తో వచ్చినా అలర్ట్ అవుతుంటారు.

ఐతే సూర్య రెట్రో సినిమా విషయంలో తెలుగు ఆడియన్స్ ని దృష్టిలో పెట్టుకుని కూడా మూవీని చేస్తున్నారట. సూర్య సినిమాలు తెలుగులో రిలీజ్ అవుతుంటాయి. సూర్యకి తెలుగులో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని తెలిసినా అతను తెలుగు సరిగా మాట్లాడడు. ఇప్పుడిప్పుడే ట్రై చేస్తున్నాడు. ఇక తెలుగు సొంత డబ్బింగ్ చెప్పాలని ప్రయత్నిస్తున్నాడు కానీ అది పైపైన చెప్పినట్ట్ అనిపిస్తుంది.

ఐతే రెట్రో సినిమా తన ఫ్యాన్స్ ఎలాంటి అంచనాలతో ఉన్నారో అలాంటి సినిమా అని తెలుసుకున్న సూర్య ఈసారి తెలుగు డబ్బింగ్ విషయంలో చాలా జాగ్రత్త పడాలని అనుకుంటున్నాడట. డబ్బింగ్ విషయంలో ఈసారి పర్ఫెక్ట్ ప్లాన్ తో వెళ్తున్నట్టు తెలుస్తుంది. సూర్య మాత్రమే కాదు కార్తీక్ సుబ్బరాజ్ సినిమాలకు తెలుగులో మంచి ఫ్యాన్స్ ఉన్నారు. సో సూర్య తో అతను చేస్తున్న సినిమా అంటే నెక్స్ట్ లెవెల్ అంచనాలు ఉంటాయి. అందుకే ఈ కాంబో సినిమాను అటు తమిళ్ లో ఎలాగైతే భారీ రిలీజ్ ఉండేలా చేస్తున్నారో తెలుగులో కూడా అదే చేస్తున్నారట. ఈసారి తెలుగు వెర్షన్ మీద కూడా సూర్య స్పెషల్ ఫోకస్ చేస్తున్నాడు కాబట్టి సంథింగ్ స్పెషల్ గా ఉంటుందని తెలుస్తుంది. సూర్య రెట్రో సినిమాలో బుట్ట బొమ్మ పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమాను మే 1న రిలీజ్ లాక్ చేశారు. కంగువ వల్ల పూర్తిగా నిరుత్సాహపడ్డ సూర్య ఈ సినిమాతో డబుల్ ట్రీట్ ఇవ్వాలని ఫిక్స్ అయ్యాడు. ఎలాగు అక్కడ ఉంది కార్తీక్ సుబ్బరాజు కాబట్టి ఏం చేస్తాడో చూడాలి.